


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శుక్రవారం 22 ఆగష్టు 2025 పేజీలు 8


## ఇందిరమ్మ లబ్ధిదారుల ఇండ్లను ప్రాథమిక హెల్త్ సెంటర్‌ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**మరికల్ మేజర్‌న్యూస్:** మరికల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తనిఖీ చేశారు. ఆస్పత్రిలో ఉన్న మందుల గదికి వెళ్లి నిల్వ ఉన్న వివిధ రకాల మందులను పరిశీలించారు. ఎన్ని నెలలకు మందుల సరఫరా జరుగుతుందని మెడికల్ ఆఫీసర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి పరిధిలో ఉన్న 7 సబ్ సెంటర్లకు మందులను పంపిస్తున్నారా లేదా అనిఆరాతీశారు. మందుల జాబితాను చూశారు. పక్కనే ఉన్నటీకాల గదిలోకి వెళ్ళి ఫ్రిజ్‌లో నిల్వ ఉంచిన పలు వ్యాక్సిన్లను పరిశీలించారు. గది ముందు వేసిన కాలం చెల్లిన మందులను చూసి వాటిని ఎక్కడ పడితే అక్కడ పెడితే ఎలాగని ప్రశ్నించారు. వాటిని ఒక డబ్బాలో ప్యాక్ చేసి బయో వెస్టేజ్ వెహికిల్ లో వేసి పంపించాలని సూచించారు. అనంతరం ఆమె ఆస్పత్రిలోని క్యాబోరేటరీ, ఇంజెక్షన్/ డ్రెస్సింగ్ రూమ్, ప్రసూతి గది, ఇన్‌పేషెంట్ గదులను పరిశీలించారు. ఆస్పత్రిలో నెలకు ఎన్ని ప్రసవాలు జరుగుతాయని, గతనెలలో ఎన్ని జరిగాయని అడిగి తెలుసుకున్నారు. ఇన్‌వార్డులో చికిత్స పొందుతున్న ఓ గర్భిణికి సంబంధించిన ఆరోగ్య వివరాల కార్డును పరిశీలించారు. అనంత రం ఆస్పత్రి బయట నిరుపయోగంగా ఉన్న మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకురావాలని, రోగుల బంధువుల నిరీక్షణ గది చుట్టూ, అలాగే ఆస్పత్రి ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగింప చేసి పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఎంపీవో పావని కి సూచించారు. మద్వార్ మార్గంలోని శాంతి నగర్ కాలనీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. అక్కడున్న రెండు ఇండ్లల్లో ఒక ఇల్లు ఇంకా బేస్ మెంట్ కూడా పూర్తి కాకపోవడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. మరికల్ మండల కేంద్రానికి

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి



- వర్షాల వలన దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించిన రాష్ట విపత్తు నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్
- సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల జూనియర్ కళాశాలలో విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన విపత్తు నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి
- మహబూబ్ నగర్ జిల్లాలో రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ పర్యటన

**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా జిల్లాలో ప్రాణ ఆస్తి నష్టం లేకుండా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండి సమన్వయంతో చర్యలు తీసుకుందని రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. గురువారం జిల్లాకేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో (కలెక్టరేట్)లో వి.సికాన్ఫరెన్స్‌హాల్‌లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్.పి.డి జానకి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అధనపు కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులతో శాఖల వారీగా వరదల వల్ల జరిగిన నష్టాలు, నివారణ సహాయక చర్యలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్%డ%బి, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ, మున్సిపల్ కమిషనర్‌లు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, ఇరిగేషన్ శాఖ, విద్యుత్ శాఖ, వ్యవసాయ, ఉద్యాన, మత్స్య, పశు సంవర్ధక, రెవెన్యూ పంచాయతీ శాఖల అధికారులు శాఖల వారీగా వర్షాల వలన తలెత్తిన పరిస్థితులు తీసుకున్న చర్యలు పై వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో జూన్ నుండి ఇప్పటి వరకు 336.9 మి.మీ. సాధారణ వర్షపాతంకు గాను 618.3 మి.మీ. వర్షపాతం నమోదైందని, రాష్ట్రంలో సాధారణ వర్షపాతం కన్నా అత్యధికంగా వర్షపాతం నమోదైన జిల్లాలలో

మిగతా 2లో

## యూరియా కోసం..

# రోడ్డెక్కిన రైతులు



### సహకార కేంద్రాల వద్ద అన్నదాతల ఆగ్రహం

**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో యూరియా కోసం రైతులు రోడ్డెక్కారు. అవసరం మేరకు యూరియా దొరకకపోవడంతో చాలా చోట్ల అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. భారీ వర్షాల సైతం లెక్కచేయకుండా స్థానిక సహకార సంఘం కార్యాలయాల ముందు క్యూలో నిలబడిన యూరియా దొరకకపోవడం వల్ల రైతులు పడిగాపులు కాసి ప్రభుత్వంపై అధికారులపై మండిపడుతున్నారు. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, గద్వాల, వనపర్తి, నారాయణపేట జిల్లా కేంద్రాలలో యూరియా కోసం రైతులు నానా అగచాట్లు పడుతున్నారు. అయినప్పటికిని యూరియా రైతులకు అందడం లేదు. డిమాండ్‌కు సరిపడా యూరియా అందకపోవడంతో అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో విస్తారంగా కురుస్తున్న వర్షాలతో వానకాలం సీజన్ నాట్లు ముగింపు దశకు చేరుకున్నాయి. వరి నాట్లు పడిన 10 నుంచి 15 రోజులకు రైతులు ప్రతి ఎకరాకు ఒక బస్తా నుంచి రెండు బస్తాల వరకు యూరియాని ఉపయోగించుకుంటారు. తర్వాత మళ్లీ 45 రోజులకు మరోసారి యూరియాను వాడుతారు...మరో వైపు ఉమ్మడి జిల్లాలో పత్తి మొక్కజొన్న పంటలకు కూడా యూరియా వినియోగం పెరుగుతుంది.. దీంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అవసరమైన యూరియా కోసం రోజురోజుకు డిమాండ్ ఎక్కువ అవుతుంది. ఉమ్మడి జిల్లాలో ఈ సీజన్ ముగిసే సరికి పత్తి వరి కంది మొక్కజొన్న జొన్న తదితర పంటలు మొత్తం 18 లక్షల 92 వేల ఎకరాల్లో సాగుతాయని వ్యవసాయ అధికారులు అంచనా వేశారు. అందుకు కోటి 17 లక్షల 725 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా ఇప్పటివరకు ఉమ్మడి జిల్లాకు 81,312 మెట్రిక్ టన్నులే సరఫరా అయినట్లు తెలుస్తుంది. ఇంకా 37,195 మెట్ల

మిగతా 2లో

## కబ్జాకు గురైన

# కుమ్మరి కుంట..?

- సర్వేయర్ల పేరుతో అధికారుల కాలయాపన..!
- చర్యలు తీసుకోవడంలో విఫలం



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలోని కల్వకుర్తి, నాగర్ కర్నూల్ ప్రధాన రహదారిలో గ్రీన్ పార్క్ వెంచర్ ఎదురుగా ఉన్న సర్వే నెంబర్ 755లో గల నాలుగు ఎకరాల 25 గుంటల్లో ఉన్న కుమ్మరి కుంట కబ్జాకు గురైన అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం శోచనీయం. కుమ్మరి కుంటను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపట్టారని రెవిన్యూ, ఇరిగేషన్ అధికారుల దృష్టికి వచ్చినప్పటికీ అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడంపై అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా చెప్పవచ్చు, అటు ఇరిగేషన్, ఇటు రెవెన్యూ అధికారులు ఒకరిపై ఒకరు సాకులు చెప్పుకుంటూ సర్వేయర్ల పేరుతో కాలయాపన చేస్తూ అక్రమార్కులను ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి, ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్లలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని అటు ప్రభుత్వం హైడ్రా పేరుతో అక్రమ నిర్మాణాలను కూల్చివస్తున్నప్పటికీ కల్వకుర్తిలోని అధికారులు మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరించడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి, కుమ్మరి కుంట పై చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలమయ్యారని ప్రజలు ఆరోపిస్తున్నారు, ఇటీవల అకాల వర్షాలతో కల్వకుర్తి మున్సిపాలిటీ లోని విద్యానగర్ కాలనీలోని ఇండ్లు

మిగతా 2లో

## ఘనంగా పోచమ్మతల్లి బోనాల పండుగ



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని అంబేద్కర్ నగర్ కాలనీలో నూతనంగా పున: ప్రతిష్టించిన పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా గురువారం మాజీ కౌన్సిలర్ గోరేటి శ్రీనివాసులు, ఆలయ కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బోనాలు పండుగ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయకుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ,%డ% విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ జిల్లెల్ల రాములు తదితర నాయకులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు, ఈ కార్యక్రమంలో నాయకులు వర్కాల భాస్కర్ రెడ్డి, కుడుముల చంద్రకాంత్ రెడ్డి, సంతు యాదవ్, దున్న భాస్కర్, నాని యాదవ్, దున్న సురేష్, భక్తులు, కాలనీ ప్రజలు తదితరులు ఉన్నారు.

## 1104 యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



**పాలమూరు మేజర్‌న్యూస్:** తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూ నియన్ నూతన కమిటీని గురువారం మహబూబ్‌నగర్ సర్కిల్ కార్యాలయంలో ఎన్నుకున్నారు. 1104 యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబాబా ఆధ్వర్యంలో జరిగిన నూతన కమిటీలో ట్రాన్స్కో మహబూబ్ నగర్ రీజనల్ అధ్యక్షులుగా జే.రఘువీర్ రెడ్డి, రీజియన్ సెక్రటరీగా రాఘవేందర్ గౌడ్, రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ జితేందర్ రెడ్డి, రీజనల్ అడిషనల్ సెక్రెటరీ వై.స్వామి గౌడ్, రీజనల్ ఉపాధ్యక్షులుగా టి. స్వాతి, శివ కుమార్, రీజనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎం.డి ఇక్బాల్ ,సి. హెచ్ చెన్నయ్య రీజనల్ అసిస్టెంట్ సెక్రెటరీ గా సి.సత్యనారాయణ, రీజనల్ ట్రెజరర్ గా ఎం.డి మక్సూద్ అలీ ని ఎన్నుకున్నారు.

## ఇందిరమ్మ లబ్ధిదారుల ఇండ్లను ప్రాథమిక హెల్త్ సెంటర్‌ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

(మొదటిపేజీ తరువాయి)

మంజూరైన 65 ఇండ్లల్లో కేవలం 11 ఇండ్ల నిర్మాణాలు బేస్ మెంట్ దశలోనే అది కూడా అసంపూర్తిగా ఉన్నాయని, ఇలాగైతే కుదరదని, ఇంకా బేస్ మెంట్ మార్కింగ్ కానీ వాటిని రద్దు చేయాలని ఆమె ఆదేశించారు. ఇసుక సమస్య, వర్షాల వల్ల ఇండ్ల నిర్మాణాలు ఆలస్యం అవుతున్నాయని అధికారులు తెలపగావర్షాలు వారం రోజుల నుంచి కురుస్తున్నా యనీ, అంతకు ముందు ఏం చేశారని ప్రశ్నించారు. జిల్లాలోనే మరికల్ మండలంలో మంజూరైన 251ఇండ్ల నిర్మాణాలలో చివరి స్థానంలో ఉందని వెంటనే ఇండ్ల నిర్మాణాలలో పురోగతి సాధించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డెక్కిన రైతులు

(మొదటిపేజీ తరువాయి)

యూరియా సరఫరా కావాల్సి ఉండగా రైతులు రోజు దుకాణాల ఎదుట క్యూ కడుతున్నారు. పొలం పనులు మానుకొని తెల్లవారుజాము నుంచే యూరియా దుకాణాల వద్ద యూరియా దొరక్క పోవడంతో రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నారు. 15 రోజులుగా నిరంతరంగా వర్షాలు కురుస్తుండడంతో పడుతున్న వర్షాన్ని కూడా సైతం లెక్కచేయకుండా యూరియా కోసం బారులు తీరారు. తీరా కొద్దిసేపు యూరియా సరఫరా చేసి అధికారులు చేతులెత్తేయడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక చేసేది ఏమీ లేక యూరియా కొరతకు నిరసనగా రైతులు రాస్తారోకో కి దిగుతున్నారు. ఉమ్మడి జిల్లా లోని ఆత్మకూరు, అమరచింత అదేవిధంగా నవాబ్పేట, హన్వాడ, అలంపూర్ ప్రాంతాలలో స్థానిక సహకార సంఘం కార్యాలయం ఎదుట ముసురు వర్షంలో కూపన్ల కోసం బారులు తీరారు. సాగు విస్తీర్ణంతో నిమిత్తం లేకుండా ఒక్కో రైతుకు కేవలం రెండు బస్తాల యూరియా మాత్రమే ఇచ్చే విధంగా టోకెన్లు జారీ చేయడాన్ని రైతులు అభ్యంతరము చెబుతున్నారు.

## కబ్జాకు గురైన కుమ్మరి కుంట..?

(మొదటిపేజీ తరువాయి)

నీట మునిగిన విషయం తెలిసిందే, చెరువులు కుంటలు కబ్జాకు గురైతే ఇలాంటి ఘటనలు మరిన్ని పునరావృతం అయ్యే అవకాశం ఉంటుంది, కాబట్టి చెరువులు, కుంటల పై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి కబ్జాకు గురికాకుండా కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.



● కుమ్మరి కుంట కబ్జా అయిన విషయంపై కల్వకుర్తి తాహసిల్దార్‌ను అడిగి తెలుసుకుంటా. కుమ్మరి కుంటకు హద్దులు గుర్తిస్తాం, బౌండరీ ఏర్పాటు చేస్తాం. చెరువులను, కుంటలను కాపాడుతాం.

**– ఆర్డీవో మోదుకు పూర్ణ జనార్దన్ రెడ్డి.**

## వరల్డ్ సీనియర్ సిటిజన్స్ డే : జీవన ప్రమాణాన్ని పెంచుదాం




**దామరగిద్ద మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని బాపన్‌పల్లి గ్రామంలో గురువారం జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ప్రధాన న్యాయమూర్తి లీగల్ సర్వీసెస్ సంస్థ చైర్మన్ ఆదేశాల మేరకు లీగల్ సర్వీసెస్ సంస్థ సెక్రటరీ వింధ్య నాయక్ ఆధ్వర్యంలో ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవం (వరల్డ్ సీనియర్ సిటిజన్స్ డే) సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. వృద్ధుల సంరక్షణ మరియు సంక్షేమానికి సంబంధించిన చట్టాలు, పథకాల గురించి అవగాహన కల్పించడం. ముఖ్యంగా, “తల్లిదండ్రులు మరియు సీనియర్ సిటిజన్ల నిర్వహణ మరియు సంక్షేమ చట్టం, 2007” గురించి వివరించారు .ఈ చట్టం ప్రకారం, పిల్లలు మరియు వారసులు తమ తల్లిదండ్రులకు మరియు సీనియర్ సిటిజన్లకు ఆర్థిక సహాయం అందించడం, వారి బాగోగులు చూడటం వంటివి వారి చట్టబద్ధమైన బాధ్యత. ఈ చట్టం ప్రకారం, పిల్లలు మరియు వారసులు తమ తల్లిదండ్రులు మరియు సీనియర్ సిటిజన్లకు ఆర్థికంగా, శారీరకంగా, మానసికంగా సహాయం అందించడం వారి చట్టబద్ధమైన బాధ్యత. వృద్ధులకు వైద్య, ఆరోగ్య సంరక్షణ మరియు ఇతర సంక్షేమ సేవలను అందించాలి. సమాజంలో ప్రతి ఒక్కరూ వృద్ధులకు సహాయం చేయాలి. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంస్థ ద్వారా పేదలకు ఉచిత న్యాయాన్ని ప్రజల వద్దకు పొందవచ్చు అన్నారు. తమపిల్లలకు చిన్నవయస్సులో పెళ్లిళ్లు చేస్తే పెద్దవారిదే తప్పుగా తల్లితండ్రుల నిర్వహణ, చట్టాలపై ఉచిత న్యాయసహాయం ఎలా పొందాలి అమలు వంటివి, న్యాయ సలహాల కోసం 15100 నెంబర్‌కు ఫోన్ చేసి తమసమస్యను చెప్తే ఈ సంస్థలో పరిష్కారం చూపడం జరుగుతుందని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే.సురేష్ మరియు చీఫ్‌లీగల్ ఎయిడ్‌డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మిపతి గౌడ్ , అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సెల్ నాగేశ్వరి మరియు పంచాయత్ సెక్రటరీ బిందు రాణి , రాధా కృష్ణ మహిళా పొదుపు సంగం అధ్యక్షుడు, పోలీస్ సిబ్బంది తిమ్మరెడ్డి గోవర్ధన్ మరియు పార లీగల్ వాలంటీర్ ఆశప్ప, రూపిక, యాదమ్మ శాంతకుమారి,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటాం

### - మండల పార్టీ అధ్యక్షులు కోట రాములు



**చిన్నచింతకుంట. మేజర్‌న్యూస్:** చిన్నచింతకుంట మండలం పల్లమర్రి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త దండు చంద్రయ్య కొన్ని రోజుల క్రితం గుండెపోటు తో మరణించారు దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం చిన్న చింతకుంట మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆ కుటుంబానికి ఆదుకోవాలనే ఉద్దేశం తో మండల నాయకుల తరుపున 35,000 రూపాయలను దండు చంద్రయ్య భార్య పల్లవి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కోట రాములు అందజేశారు. ఈ సందర్భంగా కోట రాములు మాట్లాడుతూ పార్టీ సీనియర్ కార్యకర్త దండు చంద్రయ్య కుటుంబానికి ఆదుకోవాలనే ఉద్దేశంతో దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఇంటి నిర్మాణం కోసం 1,00,000 రూపాయలను గతంలోనే అందజేసినట్లు గుర్తు చేశారు. శుక్రవారం దండు చంద్రయ్య కుటుంబం ఇంటి నిర్మాణం పూర్తి చేసుకొని నేడు గృహప్రవేశం సందర్భంగా వారి ఇంటికి వెళ్లి గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొని మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు అంతా కలిసి 35,000 రూపాయలు జమ చేసి వారి కుటుంబ సభ్యులకు అందజేసినట్లు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కోట రాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు రవీందర్ రెడ్డి, శివ శంకర్ గౌడ్, రఘువర్ధన్ గౌడ్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ రాము, మండల ఆల యువసేన నాయకులు అనిల్ గౌడ్, అశోక్ కుమార్ మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్థిక నేరం మోసం కేసులో గోనూరు రమేష్ అరెస్ట్ .. రిమాండ్ : సీఐ కృష్ణయ్య



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** బ్యాంకులను మోసం చేసి కోట్ల రూపాయల రుణం పొంది ఆర్థిక నేరానికి పాల్పడిన కేసులో నిందితులకు లబ్ది చేకూర్చాలని చేసిన కుట్రలో భాగస్వామ్యం ఉండటంతో ఓ వ్యక్తిని వనపర్తి పోలీసులు అరెస్ట్ చేశారు. వనపర్తి పట్టణానికి చెందిన కానిస్టేబుల్ రాకేష్ కేసులో కుట్ర పూరితంగా వ్యవహరించినందుకు నిందితుడైన వనపర్తి పట్టణ వాసి గోనూర్ రమేష్ ను సోమవారం రోజు వనపర్తి పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేసి బ్యాంకులను మోసం చేయడానికి బ్యాంక్ నుండి పొందిన రుణంతో వేరే ఆస్తులు కొని రాకేష్ కు సహకరించడం కోసం గోనూర్ రమేష్ ఏజిపిఏ చేసుకున్నట్లు గుర్తించామని సీఐ తెలిపారు. రాకేష్ చేసిన ఆర్థిక నేరంలో గోనూరు రమేష్ కుట్రలో భాగస్వామ్యం ఉందని విచారణలో తేలినందున అతనిని అరెస్ట్ చేసి రిమాండ్ చేశామని అన్నారు. ప్రభుత్వ సంస్థలు లేదా ప్రైవేటు సంస్థలను వ్యక్తులను ఉద్దేశపూర్వకంగా కుట్రచేసి మోసం చేస్తే ఎంతటి వారికైనా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

(మొదటిపేజీ తరువాయి)

రెండవ స్థానంలో ఉందని, 83.5 శాతం అధికంగా నమోదైందని అన్నారు. పట్టణ, గ్రామ ప్రాంతాలలో లోతట్టు ప్రాంతాల్లో ఉన్న నివాసితులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. వర్షాల వలన ఎటువంటి సంఘటనలు జరుగకుండా జిల్లా కలెక్టర్, ఎస్.పి., ఎస్.డి.ఆర్. ఎఫ్, అధికార యంత్రాగం సరైన చర్యలు తీసుకున్నారని, మూసా పేట మండలం లో ఆగస్టు 13 రాత్రి కురిసిన వర్షానికి పో గ్రామ శివారులో కప్పెట,పెద్దమ్మ వాగు మధ్య నీటిలో చిక్కిన 10 మంది గొర్రెల కాపరులు,970 గొర్రెలను అగ్నిమాపక శాఖ,ఎస్.డి.ఆర్.ఎఫ్, పోలీస్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో వ్యవహరించి రక్షించడం అభినందనీయం అన్నారు. వ్యవసాయ శాఖ పంట నష్టం,ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ఆగస్టు 14న ఎక్కువ వర్షపాతం నమోదు అయిందని,జడ్చర్ల లో 12 సెంటి మీటర్ లు,కొన్ని మండలంలలో 9 సెంటిమీటర్‌లు నమోదు జరిగినట్లు తెలిపారు.లో లెవెల్ కాజ్ వే లు వరద నీరు ప్రవాహం ఉందని అన్నారు జిల్లాలో చెరువుల్లో పూర్తిగా నిండినవి, 75 శాతం నిండిన చెరువులు ఉన్నాయని వివరాలు తెలిపారు. వర్షపు నీరు వలనలో లెవెల్ కాజ్ వేల పై బారికేడింగ్ ఏర్పాటు చేసి ట్రాఫిక్ ను మళ్లించి ఎటువంటి సంఘటనలు జరుగ కుండా చర్యలు తీసుకున్నట్లు,తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో 24%ఇ%7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి వర్షాలు,వరదలు వలన వచ్చిన కాల్ లకు స్పందించి తగు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మండలంలో ఏం.పి.డి. ఓ., తహశీల్దార్, ఎస్. ఐలతో ర్యాపిడ్ రెస్పాన్స్‌టీమ్‌లు ఏర్పాటు చేసినట్లు, పంచాయతీ కార్యదర్శులను అప్రమత్తం చేసినట్లు తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీలో సహాయక శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని, పట్టణ ప్రాంతాల్లో లోతట్టు ప్రాంతాల ప్రజలను కమ్యూనిటీ హాల్,లు ఫంక్షన్ హాల్ లో సహాయక శిబిరాలకు తరలించి ముందు జాగ్రత్త చర్యకు చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో ఒక మోస్తరు నుండి మధ్యస్తంగా వర్షాలు కురిసినట్టు తెలిపారు. వర్షాల వలన ఒక ఇండ్లు పూర్తిగా 70ఇండ్లు పాక్షికంగా నష్టం జరిగిందని, వీటికితహశీల్దార్‌లు నష్టంకు ఆర్థిక సహాయానికి ప్రతిపాదనలు పంపి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. జిల్లాలో 300 మంది ఆపదమిత్రలు ఎస్.హెచ్.జీ.,ఎక్స్,సర్వీస్ మెన్‌కు శిక్షణ నిర్వహించి గ్రామాల్లో అందుబాటు లో ఉన్నారని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్పీ డి జానకి, స్థానిక సంస్థల అదన కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. వర్షాలు, వరదల వలన దెబ్బతిన్న ప్రాంతాలను సందర్శన సమావేశంకు ముందు జిల్లాలో వర్షాలు, వరదలవల్ల దెబ్బతిన ప్రాంతాలను రెవెన్యూ(విపత్తుల నిర్వహణ శాఖ)ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ సందర్శించారు. దివిటిపల్లి అమరాజా ఫ్యాక్టరీకి వెళ్ళే టి.జి.ఐ ఐ.సి. కాంప్లెక్స్ వద్ద దెబ్బతిన్న అప్రోచ్ రోడ్డును, అనంతరం భూత్పూర్ మండలంలో అమిస్తాపూర్ నుండి రామదాసు తండా మధ్యదెబ్బతిన్న రోడ్డును, జిల్లా కేంద్రంలో పాలిటెక్నిక్ కాలేజీ వెళ్ళే వర్షపు నీటితో నిండిన రైల్వే అండర్ బ్రిడ్జిని ఆయన పరిశీలించారు.దెబ్బతిన్న రహదారి, రైల్వే అండర్ బ్రిడ్జి పునరుద్ధరణ పనులు గురించి కలెక్టర్ విజయేందిర బోయి, రైల్వే,మున్సిపల్ ,టి.జి.ఐ.ఐ.సి అధికారులుఆయనకు వివరించారు.జడ్చర్ల మండలం సాంఘిక సంక్షేమ (బాలికల) గురుకుల జూనియర్ కళాశాల సందర్శన, విద్యార్థినులతో కలిసి భోజనం జడ్చర్ల మండలం చిట్టిబోయిన పల్లి సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించి వారితో కలిసి విపత్తు నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి తదితరులు భోజనం చేశారు. గురుకుల పాఠశాలలో వంట గది, స్టోర్ రూమ్ పరిశీలించారు.

## పనుల జాతరపై రేపు గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించాలి : ఎంపీడీవో నాగేంద్రం



**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఎంపీడీవో నాగేంద్ర ఆధ్వర్యంలో పనుల జాతరపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ సెక్రటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు రేపు గ్రామాల్లో గ్రామసభలను నిర్వహించి పనుల జాతర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. 2024%-%25 ఆర్థిక సంవత్సరంలో పూర్తయిన పనులను ప్రజలకు వివరించడంతో పాటు ప్రారంభించబోయే కొత్త పనులకు శంకుస్థాపనలు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పంచాయతీ సెక్రటరీలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నేడు జిల్లాస్థాయి అథ్లెటిక్స్ సెలక్షన్స్

**వనపర్తి, మేజర్‌న్యూస్:** తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పాలమూరు యూనివర్సిటీలో ఆగస్టు నెల 30, 31వతేదీలలో జరుగబోయే తెలంగాణ రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ 2025 కొరకై జిల్లాస్థాయి అథ్లెటిక్స్ సెలెక్షన్స్ వనపర్తి లోని డాక్టర్ బాలకృష్ణయ్య క్రీడాప్రాంగణంలో నేడు నిర్వహించనున్నామని అందుకు క్రీడాకారులు సిద్ధంగా ఉండాలని, ఉదయం 9 గంటలకు రిపోర్ట్ చేయగలరని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు వాకిటి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి నందిమల్ల శ్రీకాంత్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

## మిల్లర్లు 2024 - 25 సీజన్



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** ఖరీఫ్ 2024-25 సీజన్‌కు సంబంధించిన సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) డెలివరీలను త్వరగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యానాయక్ ఆదేశించారు. గురువారం పానగల్ మండలంలోని మేహరూన్, మల్లికార్జున రైస్ మిల్లులను ఆయన తనిఖీ చేసి, ధాన్యం నిల్వలు, ప్రాసెసింగ్ వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని నిర్ణీత గడువులోగా మిల్లింగ్ చేసి, బియ్యాన్ని ప్రభుత్వానికి అప్పగించాలని సూచించారు. డెలివరీలో జాప్యం జరిగితే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. రైస్ మిల్లు యజమానులు సహకరించి, త్వరగా బియ్యాన్ని పౌరసరఫరాల సంస్థకు అందించాలని కోరారు. పౌరసరఫరాల శాఖ డీఎం జగన్ మోహన్, డీసీఎస్ఓ కాశీ విశ్వనాథ్, తహసీల్దార్ సత్యనారాయణ రెడ్డి, తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఘనంగా నాబీశిల (బొడ్రాయి) పున ప్రతిష్టాపన



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల పరిధిలోని సిపూర్ గ్రామంలో మూడు రోజులు నాబీశిల (బొడ్రాయి), నవగ్రహాది దేవత, జంట నాగదేవత విగ్రహ ప్రతిష్ట పూజా కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగాయి. మొదటిరోజు ఏకాదశి, 19వ తారీఖు మంగళవారం రోజున ఉదయం 9 .18 నిమిషాల నుండి విగ్రహాలు ప్రతిష్ట సందర్భంగా పుణ్య వచనము, గణపతి పూజ మరియు విగ్రహాలకు జలాధివాసం మహా మంగళ హారతి జరిగాయి. రెండవ రోజు 20వ తారీకు బుధవారం ఉదయం 9:30 నుండిఈ వేద పారాయణం మరియు మధ్యాహ్నం రెండు గంటలకు నది జలాలతో అభిషేకం అనంతరం శయ్యా దివాసం జరిగాయి. మూడవరోజు 21వ తారీకు గురువారం 9.18 నిమిషాల నుండి 10 53 నిమిషాల లోపల శ్రీ నవగ్రహ దేవత సహిత నాభిశీల (బొడ్రాయి) మరియు జంట నాగదేవతలు 5 మంది అయ్యగార్లతో యంత్ర ప్రతిష్ట చేసి పూజా కార్యక్రమాలు వైభవంగా జరుపబడ్డాయి. చివరి రోజు అయిన గురువారం రోజు బొడ్రాయిని మరియు నవగ్రహాలు, నాగదేవతల విగ్రహాలు, శబ్ద ధనులచే గ్రామ వీధుల గుండా భజన భక్తాదులతో ఊరేగింపు చేయడం జరిగింది. ఈ మూడు రోజులు జరిగిన కార్యక్రమానికి పుట్టింటి ఆడబిడ్డలు మొదట పుట్టింటి కడపను పూజించి మరియు బచ్చాల తో నాభిశీల (బొడ్రాయి) కు నైవేద్యాలు సమర్పించి అందరూ చల్లగా ఉండాలని కోరుకొని, పుట్టింటి వాళ్లకు దీవెనలు ఇవ్వాలని బాపని అయ్యగార్లు చెప్పిన విధంగా ఆడబిడ్డలు మరియు గ్రామ ప్రజలు తదితరులు అందరూ పాల్గొని నాబిశిల (బొడ్రాయి)కి మరియు నవగ్రహాదా దేవత, జంట నాగదేవత విగ్రహలకు ధూప దీప నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ పూజా కార్యక్రమం అనంతరం అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం సజావుగా జరిగినందుకు గ్రామ ప్రజలు యువకులు, గ్రామ పెద్దలు, నాయకులు తదితరులు ఎంతో సంతోష వ్యక్తం చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని దిశానిర్దేశం

### - ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**లింగాల, మేజర్‌న్యూస్:** బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా పని చేస్తున్న కాంగ్రెస్ పార్టీబలోపేతానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. గురువారం మండల పరిధిలోని అవుసలికుంట గ్రామంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రంగినేని శ్రీనివాస రావు ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి వెన్నెముక లాంటి వారని, కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలలో కార్యకర్తల కృషి గొప్పదని అన్నారు. పార్టీ సిద్ధాంతాలను లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అంకితభావంతో పనిచేసే వారికి కాంగ్రెస్ పార్టీలో తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాల ఫలాలు అట్టడుగు వర్గాల చెంతకు చేర్చుతూ ప్రజాసేవకు అంకితభావంతో పనిచేసే వారిని ప్రజలు చిరస్థాయిగా గుర్తించుకుంటారని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధికి పట్టం కడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో విస్తృతమైన ప్రచారం నిర్వహించాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను, మద్దతుదారులను గెలిపించే విధంగా కార్యకర్తలు నాయకులు ఏకతాటిపై నిలిచి క్రియాశీలక పాత్ర పోషించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా పాలనలో అన్ని రంగాల సమగ్ర అభివృద్ధితో తెలంగాణ రాష్ట్రం పురోభివృద్ధి చెందుతున్నదని అన్నారు. ప్రజల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న అభివృద్ధి పథకాల ఫలాలు అట్టడుగున ఉన్న బడుగు బలహీన వర్గాల చెంతకు చేర్చే విధంగా కృషి చేయాలన్నారు. సమిష్టిగా కృషిచేస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల గెలిపే లక్ష్యంగా పనిచేస్తూ సత్తా చాటాలని కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రంగినేని శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరమ్మ, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివ, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్ 44 నుండి కడుకుంట్ల పెద్దగూడెం రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలి

### - జిల్లా అధ్యక్షులు డి.నారాయణ
### - స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ పురుషోత్తం రెడ్డి
### - మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి

వనపర్తి, మేజర్‌న్యూస్: జాతీయ రహదారి 44 నుండి కడుకుంట్ల పెద్దగూడెం వరకు మంజూరైన రోడ్డు పనులను వెంటనే చేపట్టాలని పనులు ప్రారంభించాలని వనపర్తి జిల్లా బిజెపి అధ్యక్షులు డి నారాయణ, బిజెపి స్థానిక సంస్థల జిల్లా ఎన్నికల కన్వీనర్ పురుషోత్తం రెడ్డి, వనపర్తి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం వారు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ ఎన్ రామచంద్రరావు ఆదేశం మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలు, స్థానిక సమస్యలపై ధర్నా,నిరసన కార్యక్రమాలలో భాగంగా వనపర్తి మండల అధ్యక్షుడు సంద వెంకటేష్ ఆధ్వర్యంలో ఎన్ హెచ్ 44 నుండి కడుకుంట్ల మీదుగా పెద్దగూడెం దాకా బీటీ రోడ్డు పనులు పూర్తిచేయాలని కోరుతూ కడుకుంట్ల నుండి పెద్దగూడెం దాక పాదయాత్ర చేసి అనంతరం జిల్లా కలెక్టరేట్ ఏవోకు వినతి పత్రం సమర్పించారు. జిల్లా అధ్యక్షులు డి.నారాయణ, పురుషోత్తం రెడ్డి, ఆర్‌లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలు 421 హామీల వైఫల్యాలపై రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు జిల్లా వ్యాప్తంగా, మండల కేంద్రాల్లో ధర్నాలలో భాగంగా వనపర్తి మండలంలో బెంగళూరు జాతీయ రహదారి ఎన్ హెచ్ 44 నుండి కడుకుంట్ల మీదుగా పెద్దగూడెం వరకు బీటీ రోడ్డు 2022లో మంజూరయ్యి, రోడ్ల నిర్మాణంలో భాగంగా రెండు వాటర్ ఫ్లోర్ బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేసి బీటీ కార్పెటింగ్ ఆపివేయడం వలన మెంటేపల్లి, కడుకుంట్ల, మిరాశి పల్లి నుండి వనపర్తి వైపు వెళ్లే ప్రయాణికులు అతుకులు, గుంతల మయమైన రోడ్లతో తీవ్ర నరకయాతన అనుభవిస్తున్నారని, బీజేపీ పార్టీ గుత్తేదారును వెంటనే పూర్తి చేయాలని బిజెపి తరపున డిమాండ్ చేస్తే ,రెండేళ్ల నుండి బిల్లు రాకపోవడంతో చేయడం లేదని నిరాశక్తత వ్యక్తం చేయడం జరిగిందని అన్నారు, ఈ రోడ్డులో ప్రయాణించే ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి రోడ్డు పనులు ప్రారంభించాలని వినతి పత్రంలో కోరారు. పెబ్బేరు నుండి వనపర్తి రహదారిలో నాచహళ్లి వరకు రహదారి నిర్మించి మిగతాది వదిలేసారని నాచహళ్లి నుండి వనపర్తి వరకు ఉన్న రహదారి పెద్ద పెద్ద బావులను తలపించే గుంతలతో నిత్యం కర్నూలు, బెంగళూరు వైపు ప్రయాణించే జిల్లా




రోడ్డు నిర్మాణం చేపట్టాలని పాదయాత్ర చేస్తున్న బిజెపి జిల్లా నాయకులు



జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏఓకు వినతిపత్రం అందజేస్తున్న జిల్లా బిజెపి నాయకులు

ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారని , ప్రభుత్వం వెంటనే రోడ్డు పనులు ప్రారంభించాలని, వనపర్తి నుండి గణపురం వెళ్లే రోడ్డులో చైతన్య టెక్నో స్కూల్ నుండి చిట్యాల గురుకుల పాఠశాల వరకు పూర్తిగా గుంతల మయమైన రోడ్డుతో విద్యార్థులు నిత్యం జిల్లా కేంద్రానికి వచ్చిపోయే రైతులు మహిళలు ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడి అనేకమంది చనిపోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ స్పందించి సంబంధిత రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షం లో జిల్లా పార్టీతో కలిసి ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు రామన్న గారి వెంకటేశ్వర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, శ్రీనివాసు గౌడ్, జిల్లా కోశాధికారి బండారు కుమారస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు గోర్ల బాబురావు ,జిల్లా కౌన్సిల్ సభ్యులు పి బాలరాజు, జిల్లా నాయకులు జిపి వెంకటేష్ యాదవ్, ద్వారపోగు సుబ్రహ్మణ్యం, మండల అధ్యక్షులు సుంద వెంకటేష్, ప్రధాన కార్యదర్శులు వాకిటి సుదర్శన్, చిన్న నరసింహ, కోశాధికారి రాజేష్, ఉపాధ్యక్షులు లక్ష్మీకాంతరెడ్డి ,చిన్నయ్య యాదవ్ ,కుమారి అంజి, వెంకటేష్ నాయక్, మల్లేష్, చింతకాయల అంజి, తిరుమలేష్, మంద సోమన్న, నాచహళ్లి అంజి, తిరుపతి, రాము యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులను గౌరవించాలి : సీనియర్ సివిల్ జడ్జి వి. రజిని




**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రం లోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వృద్ధులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో వి. రజిని సీనియర్ సివిల్ జడ్జి ముఖ్యఅతిథిగా హాజరయ్యి మాట్లాడారు. పిల్లలు వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల కనీస అవసరాలను తీర్చకపోయిన వారికి గృహంలో స్థానం కల్పించకపోయినా "తల్లిదండ్రుల, వయోవృద్ధుల పోషణ మరియు సంరక్షణ చట్టం, 2007" ప్రకారం రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్‌కు తమ పిల్లలనుండి నెలకు సరిపడు డబ్బులు ఇప్పించాలని మెయింటెనెన్స్ కంప్లైంట్ ఇవ్వవచ్చు అని తెలియజేశారు. అత్యధికంగా పదివేల రూపాయల వరకు మెయింటెనెన్స్ అమౌంట్ కోరవచ్చని తెలిపారు. ఎవరైనా తల్లిదండ్రులను నిరాశ్రయులను చేస్తే 14567 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి కంప్లైంట్ చేయాలని సూచించారు. అదేవిధంగా వృద్ధుల హక్కులకు సంబంధించిన లఘు చిత్రాలను వృద్ధులతో కలిసి వీక్షించారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ పనితీరు గురించి మరియు ఏ విధముగా సంస్థ సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలకు, విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పిస్తుందో తెలియజేశారు న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కృష్ణయ్య, జిల్లా సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షులు శ్రీనివాస్ మరియు మండల సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు నరసింహ గౌడ్ పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే



**అచ్చంపేట మేజర్ న్యూస్:** అచ్చంపేట ని యోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబా రక్ మరియు సీఎంఆర్ ఎఫ్ ముఖ్యమంత్రి సహాయ నిధిచెక్కులను గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యేడాక్టర్ వంశీకృష్ణ లబ్ధి దారులకు అందజేశారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ తెలం గాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పేద ప్రజలందరికీ ఇది ఎంతో ఉపయోగ పడుతుంది, వరం లాంటిదనిపెద్ద ప్రజలందరికీ ప్రభుత్వపరంగా వచ్చేటటు వంటి సంక్షేమ కార్యక్రమాలను ఉపయోగించుకోనీ లబ్ధి పొందాలని సూచించారు. అధికారులు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నదితీర గ్రామ ప్రజల అప్రమత్తంగా ఉండాలి

### - కృష్ణానది ప్రవాహాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** కృష్ణానది పరివా హక ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని నది అగ్రహారం గ్రామంలో పుష్కర ఘాట్ వద్ద కృష్ణానది ప్రవాహాన్ని గురువారం జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు పరిశీలించారు. ఎగువన కర్ణాటక రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలకు కృష్ణ నదిలో వరద తీవ్రత పెరిగి దిగువకు వస్తున్నందున జిల్లా ఎస్పీ నది అగ్రహారం గ్రామమును సందర్శించి పుష్కర ఘాట్‌వద్ద వరదతీవ్రత వివరాలను పోలీస్‌అధికారులను అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీమాట్లాడుతూ పుష్కర ఘాట్ కు వచ్చే భక్తులు, గ్రామ ప్రజలు ఎలాంటి ప్రమాదాలకు గురి కాకుండా, తగు చర్యలు తీసుకోవాలని, హెచ్చరిక సూచిక బోర్డ్స్ ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించ్చారు. డీఎస్పీ. వై. మొగిలయ్య, సీఐ టంగుటూరి శ్రీను, గద్వాల టౌన్ ఎస్ఐ జంగిర్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన నిర్మించుకోవాలి



**ధన్వాడ మేజర్‌న్యూస్:** తమకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు త్వరిత గతిన నిర్మించు కోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. గురువా రం ధన్వాడ మండల కేంద్రంలోని బీసీ కాలనీ నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను ఆమె పరిశీలిం చారు. ఆకాలనీలో మొత్తం నాలుగు ఇండ్ల నిర్మాణ పనులు కొనసాగు తుండగా కలెక్టర్ మూడు ఇళ్లను చూశారు. ఒక ఇల్లు స్లాబ్ దశలో, మరో ఇల్లు బేస్ మెంట్, ఇంకో ఇల్లు స్లాబ్ పూర్తయింది. స్లాబ్ పూర్తయిన ఇంటిని చూసిన కలెక్టర్ ఆఇంటి లబ్ధిదారు రాలైన శారదను శాలువాతో సన్మానించారు. ధన్వాడ మండలానికి 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా అందులో ధన్వాడ మండల కేంద్రానికి 102 ఇండ్లు మంజూరు అయ్యాయని వాటిలో స్లాబ్ పూర్త యిన మొదటి ఇల్లు మీదే అని ఈ సందర్భంగా కలెక్టర్ ఆమెను అభినందిం చారు. దశల వారీగా త్వరత్వరగా నిర్మించుకుంటే డబ్బులు జమ అవుతాయని, మండలంలో మిగతా ఇండ్ల నిర్మాణాలను కూడా తొందరగా నిర్మించుకునేలా అధికారులు లబ్ధిదారులను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు.

## నాభిశిల (బొడ్రాయి) ప్రతిష్టాపనకు హాజరైన మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి



**నర్వ మేజర్‌న్యూస్:** మండలకేంద్రంలోని సిపూర్ గ్రామంలో నాబీశిల (బొడ్రాయి) మరియు నవగ్రహాద దేవత, జంట నాగదేవతలు కార్యక్రమానికి హాజరైన బి.ఆర్.ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి. సిపూర్ గ్రామంలో మూడు రోజులుగా గ్రహాల ప్రతిష్టాపన జరుగుతున్నటువంటి, ఈ కార్యక్రమానికి అతిథులుగా హాజరై గురువారం రోజు బొడ్రాయి కు మరియు నవగ్రహాలు, జంట నాగదేవతలకు మొక్కులు తీర్చుకొని గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. అతిథులుగా వచ్చినటువంటి మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డికి మరియు బిఆర్ఎస్‌పార్టీ నర్వ మండల అధ్యక్షులు వి మహేశ్వర్ రెడ్డి కి, మద్దూరు మండలం మాజీ జడ్పిటిసి ఖాసింకు శాలువలతో సన్మానించి సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి లక్ష్మీ రామకృష్ణారెడ్డి, ఉపసర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, కల్వాల్ ఆంజనేయులు, అంపయ్య, రాము గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నా తండ్రి,తాత ఆశయాలు నెరవేరుస్తా : ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నా తండ్రి చిట్టెం వెంకటేశ్వర రెడ్డి,తాత మాజీ ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి ఆశయాలను నేరవేరుస్తానని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి అన్నారు.గురువారం తన తండ్రి స్వర్గీయ చిట్టెం వెంకటేశ్వర్ రెడ్డి జయంతి సందర్భంగా నారాయణపేట కొత్త గంజ్ వద్ద వెంకటేశ్వర రెడ్డి విగ్రహానికి పూలమాల వేసినారాయణ పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షుడు కుంభం శివకు మార్ రెడ్డి , పీసీసీ సభ్యుడు చిట్టెం అభిజయ్ రెడ్డి,మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఆర్ సదా శివారెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బందికి బ్లాకెట్స్, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేశారు. అలాగే ఉచిత డయాబెటిక్, పీడియాట్రిక్ శిబిరాలను ప్రారంభించారు. అనంతరం బస్సు సౌకర్యం లేని విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ చేశారు. రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంతం అభివృద్ధి కోసం తాత, తండ్రి ఎంతో కృషి చేశారని అన్నారు. ఇంకా మిగిలి ఉన్న వారి ఆశయాలను పూర్తి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** సెప్టెంబర్1, 2025 పెన్షన్ విద్రోహదినం సందర్భంగా పీయార్టీయు టీఎస్ శ్రీరంగాపూర్ మండల శాఖ అధ్యక్షులు వసంతపురం రాజు, ప్రధాన కార్యదర్శి నాయిని విష్ణువర్ధన్ నాయుడు ఆధ్వర్యంలో శ్రీరంగాపూర్ మండల వనరుల కేంద్రంలో భోజన విరామ సమయంలో ముఖ్య అతిథులు, యూనియన్ బాధ్యుల చేతుల మీదుగా మహాధర్నా పోస్టర్ను ఘనంగా ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీరంగాపూర్ మండల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నాగేంద్రం గౌడ్ హాజరు కావడం జరిగింది. పీయార్టీయు టీఎస్ శ్రీరంగాపూర్ మండల శాఖ అధ్యక్షులు శ్రీ వసంతపురం రాజు మాట్లాడుతూ మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్ విధానాన్ని అమలుచేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు యూనియన్ ఆధ్వర్యంలో వేలాదిమందితో శాంతియుతంగా మహాధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మహాధర్నా కార్యక్రమానికి ఉపాధ్యాయులందరూ స్వచ్ఛందంగా సీఎల్ పెట్టుకొని హాజరుకావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రామచంద్రయ్య, శివశంకర్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేశ్వర్ రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జయంత్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు నరేష్, సుధాకర్, మండల కార్యవర్గ సభ్యులు దామోదర్ , ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మోజెస్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, జూనియర్ కళాశాల లెక్చరర్లు, జూనియర్ అసిస్టెంట్లు మరియు ప్రాథమిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడికి దక్కిన గౌరవం



**కోస్గి మేజర్ న్యూస్ :** మారుమూల ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తూ పాఠశాల అభ్యున్నతికి అవిరాల కృషి చేసిన ఉపాధ్యాయుడికి అరుదైన గౌరవం దక్కింది. వివరాల్లోకి వెళితే నారాయణపేట జిల్లా గుండుమాల్ మండలంలో బలభద్రయపల్లి పాఠశాలలో ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్న నరసింహ అనే ఉపాధ్యాయుడికి ఆ ఘనత దక్కింది. ప్రతిసంవత్సరం తెలంగాణ ఎస్‌సిఇఆర్‌టి ప్రచురించే మ్యాగజిన్‌లో ఉపాధ్యాయుడు నరసింహా చేసిన పనికి ఎన్‌సిఆర్‌టిఇ వారు సక్సెస్ స్టోరి ప్రచురణ చేశారు. గత12 సంవత్సరాలపాటు కోస్గిమండలంలోని బొల్వానిపల్లి పాఠశాలలో పనిచేసిన ఆయన స్వంత ఖర్చుతో పాఠశాలలో సకల సౌకర్యాలు కల్పించడం జరిగింది. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందిస్తూ ఆటలు, పాటలు, కథలు, నాటకాలు, ఏకపాత్రభినయం, జాలిపోనిక్స్ అంశాలను విన్నూతంగా బోధించటం ద్వారా విద్యార్థుల విద్యాప్రమాణాలను పెంచుకుంటూ సబెక్టు అనుసంధానం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. బెస్ట్ ప్రాక్టీస్‌లు చేయడం వలన ఎస్.సి.ఇ.ఆర్.టి మ్యాగజిన్ లో ఆరు పేజీల కథ సమాజం మనల్ని ఎప్పుడు నమ్ముతుంది అనే పేరుతో ప్రచురణ అయ్యింది. గత జూన్ 3వ తేదీన రాష్ట్ర స్థాయి ఉత్తమ శక్షణలో భాగంగా హైదరాబాద్‌లో ప్రదర్శించి రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో అధికారుల నుండి ప్రశంసలు పొందారు. ఈసందర్భంగా ఉపాధ్యాయుడు నర్సింహ్మా తన వృత్తి పట్ల అంకితభావంతో పనిచేయడం పట్లపాఠశాల ఉపాధ్యాయ బృందం ఆయనను అభినందించారు. అనంతరం ఉపాధ్యాయుడు నర్సింహ్మా మాట్లాడుతూ ఎన్‌సిఆర్‌టిఇ ప్రఖ్యాత మ్యాగజైన్‌లో బొల్వాన్‌పల్లి పాఠశాలలో చూపిన అంశాలను ప్రచురించడం ఆనందంగా ఉంది. విద్యార్థుల్లో విద్యా ప్రమాణాల పెంపుకు నా వంతు కృషి చేస్తానన్నారు.

# విద్యార్థిని ఫీజుల పేరుతో చితకబాదిన పాఠశాల గుర్తింపును రద్దు చేయాలి

### - పాఠశాల యజమాని మధుసూదన్ రెడ్డి పైన ఎఫ్ఐఆర్ చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలి



**ఐజ మేజర్‌న్యూస్:** గురువారం ఐజ మండల కేంద్రంలోని ప్రైవేటు శ్రీకృష్ణవేణి హైస్కూల్లో అక్రమ కోచింగ్‌లో పేరుతో వ్యాపారం చేస్తూ పాఠశాలను నిర్వహిస్తూ ఫీజుల పేరుతో చరణ్ తేజ అనే విద్యార్థిని తీవ్రంగా చితకబాదిన ఘటన పైన విద్యార్థి సంఘాలతో కలిసి స్కూల్ ఆవరణ లో నిరసన తెలపడం జరిగింది. ఇది రెండోసారి గతంలో కూడా రెండవ తరగతి చదువుతున్న విరాట్ శంకర్ నాయక్ అనే విద్యార్థిని కూడా తీవ్రంగా చితకబాదిన ఘటన ఉంది. తక్షణమే మండల ఎంఈఓ గారిని ఆ స్కూల్ యజమాని పైన ఎఫ్ఐఆర్ బుక్ చేసి చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకొని ఆ స్కూలు యొక్క గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఎంఈఓ ముందరనే నా బిడ్డను ఎట్లా చిత్రహింసలు పెడుతున్నాడో మధుసూదన్ రెడ్డి అని ఒక పేరెంటు తన బాధను వెళ్ళగక్కడం చాలా బాధాకరమైన ఘటన. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ వీపుల పైన వాతలు పడేటట్టు చిత్రహింసలు పెట్టి కొట్టడం చట్టనేరం కృష్ణవేణి స్కూల్ యజమాని మధుసూదన్ రెడ్డి ఆగడాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఫీజుల పేరుతో చిత్రహింసకు గురి చేస్తున్నటువంటి మాధసూదన్ రెడ్డి కఠినమైన చర్యలు తీసుకొని స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్. కృష్ణా వేణి స్కూల్లో నవోదయ కోచింగ్ సెంటర్ పేరుతో యాజమాన్యం అక్రమంగా నడుపుతూ చరణ్ తేజ్ తండ్రి వెంకటేశ్ అనే విద్యార్థి ని ఇష్టం వచ్చినట్టు నెత్తిపై గుడిప కట్టే విధంగా వీపుపై వాతలు పడే విధంగా మరియు కాళ్లపై కొట్టాడు తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు. గతంలో కూడా విద్యార్థిని చితకబాదినటువంటి ఘటన జరిగింది. అయినా తీరు మార్చుకోకుండా విద్యార్థులను వేధింపులకు గురి చేయడం దుర్మార్గం. ఐజ కృష్ణవేణి ప్రైవేట్ స్కూలు కేవలం విద్యను వ్యాపారంగా మార్చుకొని నాసిరకం విద్యను అందిస్తూ పర్మిషన్లు లేకుండా నవోదయ కోచింగ్ పేరుతో భారీ దోపిడీకి తెర లేపడం దుర్మార్గం. అధికారులకు పలుమార్లు విన్నవించిన కూడా ఆ స్కూల్ పైన చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గం అందుకే తక్షణమే ఎంఈఓ కు డీఈఓ కు కలెక్టర్ గారికి కూడా డిమాండ్ చేస్తున్నాం తక్షణమే కఠినమైన చర్యలు తీసుకొని ఆ కూలీలకు గుర్తింపు రద్దు చేయాలని అన్నారు. జిల్లాలో ప్రైవేటు స్కూళ్ల దోపిడీ రోజురోజుకు పెరిగి పోతు మరియు విద్యార్థులను బస్సుల పేర్లతో చంపుతూ, ఫీజుల పేర్లతో అడ్డమైన కోచింగ్‌ల పేర్లతో విద్యార్థులను చిత్రహింసలను పెడుతూ పర్మిషన్ లేకుండా కూడా భారీ దోపిడీకి పాల్పడుతూ విద్యను నాశనం చేసే పరిస్థితి ఉండడం దుర్మార్గమని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి వామన్ పల్లి రంగస్వామి బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు మరియు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య, పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు హాలీం పాషా, పివైఎల్ జిల్లా అధ్యక్షులు బీరెల్లి దానయ్య,, బీఆర్ఎస్వి టౌన్ మాజీ ప్రెసిడెంట్ కె.వీరేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ గుడి నిర్మాణానికి విరాళం అందించిన గోలి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని తర్నికల్ గ్రామంలో ఎస్సీ వాడలో పునర్నిర్మిస్తున్న పోచమ్మ గుడి నిర్మాణానికి గురువారం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాదులోని తన నివాసంలో 15 వేల రూపాయల నగదును గుడి నిర్వాహకులకు అందజేశారు. నాయకులు రుక్మద్దీన్, వర్కాల దేవయ్య, గోరటి శ్రీనివాసులు, తాళ్ల సురేష్ గౌడ్, పేరా కృష్ణ, పూడూరు లక్ష్మణ్, వర్కలా సురేష్ తదితరులు ఉన్నారు.

## వయోవృద్ధుల యొక్క చట్టసంబంధిత అంశాలపై అవగాహన




**గద్వాల ప్రతినిధి మేజర్‌న్యూస్:** ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫీస్ లో జిల్లా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ సభ్యులు సందర్శించారు. వయోవృద్ధుల యొక్క చట్టాల గురించి మరియు చట్టపరమైన సమస్యల గురించి పెన్షన్ యొక్క సమస్యల గురించి మరియు కుటుంబ సమస్యల గురించి చర్చించారు. చట్టసంబంధిత అంశాలపై అవగాహన కల్పిస్తూ ప్రత్యేక ఉపన్యాసం నిర్వహించారు. వయోవృద్ధుల యొక్క సమస్యలను జిల్లా న్యాయసేవాధికార సంస్థకు దరఖాస్తు చేసుకోవాలని సామరస్యంగా సమస్యలను పరిష్కరించుకోవచ్చు అన్నారు. న్యాయ సహాయం పొందే విధానం, లీగల్ ఎయిడ్ సేవలు ఎలా ఉపయోగించుకోవాలి అనే దానిపై స్పష్టతనిచ్చారు. ఈ కార్యక్రమం వారి చట్టపరమైన అవగాహనను పెంచడమే కాకుండా, ఆత్మవిశ్వాసాన్ని కూడా పెంపొందిస్తుంది. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ వి. రాజేందర్, బి. శ్రీనివాసులు, డి. లక్ష్మణ స్వామి, మరియు యూనియన్ సంఘం అధ్యక్షుడు మోహనరావు ఇతర సభ్యులు పాల్గొన్నాయి.

## చిట్టెం వెంకటేశ్వర్ రెడ్డి జయంతి సందర్భంగా నోటు పుస్తకాల పంపిణీ



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని లోకుర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు జోగి రాజు స్థానిక శాసన సభ్యులు డా "చిట్టెం పర్ణిక రెడ్డి తండ్రి శ్రీ "శే"చిట్టెం వెంకటేశ్వర్ రెడ్డి జయంతి సందర్భంగా వారి గ్రామానికి చెందిన అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు కాంగ్రెస్ పార్టీ మన అభిమాన నాయకుడు కీర్తి శేషులు శ్రీ చిట్టెం వెంకటేశ్వర్ రెడ్డి జయంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థకంగా గ్రామంలోని అంగన్వాడి సెంటర్లోని విద్యార్థులకు నోటు పుస్తకాలు మరియు స్లేట్స్ అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ స్వరూప,అంగన్వాడి టీచర్స్ సంతోష,రేణుక ,టీచర్లు మరియు నీరెటి సాయికిరణ్ కే.శ్రీను, మై పాషా నరేష్ కుమార్ పాల్గొన్నారు.

## ఫలించిన డిటిపల్లి రైతుల పోరాటం



**పాలమూరు మేజర్‌న్యూస్:** ప్రభుత్వం తీసుకున్న భూములకు నష్టపరిహారం చెల్లించాలని చేసిన దివిటిపల్లి రైతుల పోరాటం ఫలించింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు జే చంద్రశేఖర్ మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం, మెడికల్ కళాశాల కోసం గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం డివిటిపల్లి రైతులకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించకుండా భూములు తీసుకున్నదని తెలిపారు. నష్టపరిహారం చెల్లించాలని గత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన పట్టించుకోకపోవడంతో హైకోర్టును ఆశ్రయించడంతో గురువారం నష్టపరిహారం ఇవ్వాలని హైకోర్టు ఆర్డర్ ఇవ్వడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.త్వరలో అధికారిక ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉందని తెలిపారు.

# అధికారులు భాధ్యతలు విస్మరిస్తే చర్యలు తప్పవు

**- తహసీల్దార్ గైహాజరు పట్ల ఎమ్మెల్యే ఆగ్రహం**

**- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి, జిల్లాకలెక్టర్‌లకు పిర్యాదు**



**లింగాల, మేజర్‌న్యూస్:** బాధ్యతలను విస్మరిస్తూ విధులు పట్ల నిర్లక్ష్యం వహించే అధికారుల పై శాఖ పరంగా చర్యలు తప్పవని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ హెచ్చరించారు. గురువారం లింగాల తహసీల్దార్ కార్యాలన్నీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలో తహసీల్దార్, సిబ్బంది గైహాజరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బాధవత్ సంతోష్ లకు ఫోన్ ద్వారా పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాల ఫలాలను ప్రజల చెంతకు చేర్చాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. లింగాల మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న తాసిల్దార్‌తో పాటుసిబ్బంది సమయపాలన పాటించకుండా కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఇబ్బందులను గురిచేస్తున్నారని అధికారులు పనితీరుపై విస్మయాన్ని అసంతృప్తిని వ్యక్తం చేశారు. మధ్యాహ్నం 12:30 తాసిల్దార్ కార్యాలయంలో అధికారులు లేకపోవడం శోచనియమని అన్నారు. పైరవీకారులకు, దళారులకు లింగాల తాసిల్దార్ కార్యాలయం అడ్డగా మారిందని కార్యాలయంలో పనిచేస్తున్న ఒకరు తాసిల్దార్ కు ప్రభావితం చేస్తున్నారని అతను చెప్పినట్లే తాసిల్దార్ నడుచుకుంటున్నాడని తనకు నకు ఫిర్యాదులు అందాయని వాపోయారు.అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి క్షేత్రస్థాయిలో ప్రజలకు ప్రభుత్వానికి సమన్వయ పరుస్తూ సమస్యలను పరిష్కరించాలని అప్పుడే ప్రభుత్వం లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. విధులపట్ల అలసత్వం వహించిన, అనధికారికంగా కార్యాలయాలకు గైరాజరైన అధికారులు, సిబ్బందిపై శాఖ పరంగా చర్యలు తీసుకుఉంటామన్నారు. ఇప్పటికైనా లింగాల మండలంలో పనిచేస్తున్న అధికారులు ప్రభుత్వ లక్ష్యం నెరవేరే విధంగా విధులను చిత్తశుద్ధిగా నిర్వర్తించాలని సూచించారు. మారుమూల గిరిజన ప్రాంతమైన లింగాల మండల సమగ్ర అభివృద్ధికి అధికారులు పాటుపడాలని అన్నారు.

# గ్రంథాలయం, ఇందిరమ్మ ఇండ్లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** గ్రంథాలయానికి అవసరమైన పాఠ్య పుస్తకాలను, మరుగుదొడ్లు సమకూర్చాలి. జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్. జిల్లా కేంద్రంలోని గ్రంథాలయాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీలో లైబ్రరీ రూములు, విద్యార్థుల అవసరమైన సౌకర్యాలు, గ్రంథాలయ పుస్తకాలను సమగ్రంగా పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారు చదువుతున్న విధానం, ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు మరుగుదొడ్ల ప్రధాన సమస్యగా పేర్కొన్న వెంటనే కలెక్టర్ వెంటనే స్పందించి ఇంజనీరింగ్ అధికారులకు మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు. లైబ్రరీలో ఎదుర్కొంటున్న మిగతా సమస్యల పూర్తి జాబితాను సిద్ధం చేసి సమర్పించాలని కలెక్టర్ సూచించారు. ఆ జాబితా ఆధారంగా సమస్యలన్నీ పరిష్కరించడం జరుగుతుందన్నారు. పోటీపరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు అవసరమైన అన్ని పుస్తకాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. గ్రంథాలయంలో పుస్తకాలను సక్రమంగా పేర్చాలని, విద్యార్థులు సులభంగా ఉపయోగించగలిగే విధంగా ఉండాలని లైబ్రేరియన్ కు సూచించారు. లైబ్రరీలో నిరుపయోగంగా ఉన్న కంప్యూటర్లును విద్యార్థులు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొత్త లైబ్రరీ భవనం త్వరలో నిర్మాణం ప్రారంభమై, మరింత ఆధునిక, సౌకర్యవంతమైన లైబ్రరీ విద్యార్థులకు అందుబాటులో ఉండబోతుందని ఆయన తెలిపారు.కొత్త లైబ్రరీ భవన నిర్మాణాన్ని పరిశీలించి వివరాలను మున్సిపల్ కమిషనర్ తో అడిగి తెలుసుకున్నారు. విద్యాభివృద్ధి కోసం లైబ్రరీని, పుస్తకాలను సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి మీ లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. అనంతరం కలెక్టర్ జమ్మిచేడులోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలించారు. నిర్మాణాలు చేపట్టిన బిల్లుల చెల్లింపులు సక్రమంగా అందుతున్నాయా అని లబ్ధిదారున్ని అడిగి తెలుసుకున్నారు. మొదటి విడతగా మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా చేపట్టి పూర్తి చేయాలని లబ్ధిదారునికి సూచించారు. లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక అంతే విధంగా మున్సిపల్ కమిషనర్లకు లాగిన్ ఐడీ ఇవ్వాలని ఏ.డి మైన్స్ కి ఆదేశించారు. లబ్ధిదారులకు ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తామని కలెక్టర్ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ దశరథ్, లైబ్రేరియన్ రామాంజనేయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లా పరిషత్ పీఠాన్ని కైవసం చేసుకుంటాం

**- జిల్లా అభివృద్ధిలో కంకణబద్ధులం అవుతాం**

**- బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్**



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి...ప్రజల ఆశీర్వాదంతో వనపర్తి జిల్లా పరిషత్ పీఠాన్ని కైవసం చేసుకుంటామని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా బీసీ పొలిటికల్ జేఏసీని స్థాపించి.. ఓ వైపు బీసీల హక్కుల కోసం పోరాడుతూనే ఈ ప్రాంత బిడ్డగా.. ఇక్కడ జరుగుతున్న అవినీతిని.. అధికారులు, ప్రజాప్రతినిధుల అలసత్వాన్ని ఎండగడుతున్నానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కులగణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా కల్పించేందుకు అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపినా ఇంతవరకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం తమ పరిధిలో ఉన్న నామినేటెడ్ మరియు ఇతర పదవులలో బీసీలకు 42 శాతం కేటాయించాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ పొలిటికల్ జేఏసీ తమ అభ్యర్థులను నిలబెట్టి.. గెలిపించుకుని జిల్లాలోని సమస్యలను పరిష్కరిస్తామన్నారు. బీసీలు పార్టీల వారీగా విడిపోకూడదని, ఖచ్చితంగా గెలిచేలా వ్యూహాత్మక ఎత్తుగడలు ఫాలో కావాలని వివరించారు.ఎన్నికల్లో పోటీ చేస్తున్న బీసీల మధ్య చిచ్చు పెట్టేందుకు కొందరు నాయకులు కుట్రలు చేస్తుంటారని, వీటిపై అప్ర మత్తంగా ఉండాలని సూచించారు. రాజ్యాధికారానికి మూలం స్థానిక సంస్థలని, వాటిని చేజిక్కించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజల కోసం పనిచేసే వారిని ప్రజలే గెలిపిస్తారని, ప్రజల సమస్యలపై స్పందించి వాటి పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజల కోసం పోరాటాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు అరవిందా చారి, ఆర్టీఐ విభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, కొత్తకోట మండల అద్యక్షులు అంజన్న యాదవ్ ,జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, శ్రీరంగాపూర్ మండల అద్యక్షుడు ధర్మేంద్ర సాగర్, ప్రధాన కార్యదర్శి అస్కని రమేష్, మదనాపూర్ మండల కన్వీనర్ నరసింహ యాదవ్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
22 ఆగష్టు 2025

## సిపిఎస్ రద్దు కోసం మహాధర్నా గోడపత్రిక ఆవిష్కరణ




**ఉప్పునుంతల మేజర్ న్యూస్** : పీఎం శ్రీ జెడ్పి హెచ్ఎస్ ఉప్పునుంతల పాఠశాలలో టిఆర్టియు నాగర్‌కర్నూల్ గౌరవాధ్యక్షులు శ్రీ సభావత్ బిచ్యా నాయక్ గారి ఆధ్వర్యంలో సిపిఎస్ (%జూూ%) రద్దు కోరుతూ మహాధర్నా గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గౌరవాధ్యక్షులు బిచ్యా నాయక్ మాట్లాడుతూ, సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద జరగబోయే మహాధర్నాలో సిపిఎస్ మరియు ఓపిఎస్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీ మల్లికార్జున్, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ శ్యామ్ సుందర్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి శ్రీ అజ్మతుల్లా, రాష్ట్ర సీనియర్ బాధ్యులు శ్రీ రాములు నాయక్, మండల ప్రధాన కార్యదర్శి ఎండి అమీర్ పాషా తో పాటు పలువురు ఉపాధ్యాయులు, ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ సమస్యలను పరిష్కరించాలి.

### - దెబ్బతిన్న రోడ్లను పునర్నిర్మించండి.

### - రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రికి వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి.



**గద్వాలటౌన్, మేజర్‌న్యూస్:** గద్వాల నియోజకవర్గంలోని రోడ్లను పునర్నిర్మించాలని హైదరాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్స్ నందు రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సమావేశమై గద్వాల నియోజకవర్గంలో 200 కిలోమీటర్ల రోడ్ల పునర్నిర్మాణానికి ప్రతిపాధనతో కూడిన వినతిపత్రంను మంత్రికి అందజేశారు. భారీ వర్షాల కారణంగా రోడ్లు పాడైన కారణంగా తక్షణమే పునర్నిర్మించాలని కోరారు. అదే విధంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు, సమస్యలపై వినతిపత్రం అందజేశారు. గద్వాల అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. గద్వాల సమస్యలపై మంత్రి సానుకులంగా స్పందిస్తూ త్వరలోనే జిల్లాలోని రోడ్ల మంజూరి ఇచ్చి పుణనిర్మానిస్తామని, అదేవిదంగా మిగతా సమస్యలను పూర్తి చేసే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్, మాజీ ఎంపీపీ జె.విజయ్ కుమార్,మాజీ జెడ్పిటిసి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లాలో సమాచార హక్కుచట్టం కమీషనర్ల పర్యటన

### - జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్.



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** నేడు జిల్లా కేంద్రానికి సమాచార హక్కు చట్టం కమిషనర్లు పర్యటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ఓ ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 11:30 గంటలకు కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని పౌర సమాచార అధికారులు ,సహాయ పౌర సమాచార అధికారులు అప్పిలేట్ అథారిటీ అధికారులతో సమాచార హక్కు చట్టం అమలు తీరుపై సమీక్ష సమావేశం నిర్వహించనున్నారని తెలిపారు. సమాచారహక్కు చట్టం ప్రజల ప్రాథమిక హక్కు అని, ప్రజలకు ప్రభుత్వానికి జవాబుదారీతనంపై కమిషనర్లు చట్టంపై అధికారులకు అవగాహన కల్పించనున్నట్లు తెలియజేశారు. కమిషనర్లు బోరెడ్డి అయోధ్య రెడ్డి, వైష్ణవి మెర్ల, పీవీ.శ్రీనివాసరావు, దేశాల భూపాల్ రావులు జిల్లా పర్యటనకు వస్తున్నట్లు తెలిపారు. పిఐఓ లు, ఏపీఐఓ లు, అపిలేట్ అథారిటీ అధికారులు అందరూ సమావేశంలో తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## ఊట్కూర్ హాస్టల్ వార్డెన్‌ను కలిసిన ఏబీవీపీ నాయకులు



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఎస్సీ బాయ్స్ హాస్టల్ వార్డెన్ జగదీశ్వర్ రెడ్డి పై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆయన్ని సస్పెండ్ చేశారు. ఆ బాధ్యతలను మద్దూర్ హాస్టల్ వార్డెన్ వెంకటేశం ఇంచార్జ్‌గా స్వీకరించారు. ఈ సందర్భంగా స్థానిక ఏబీవీపీ నాయకులు శివ, రాహుల్, మహేష్, నవీన్, అరుణ్‌లు మర్యాదపూర్వకంగా గురువారం కొత్త వార్డెన్ వెంకటేశంను కలిసి విద్యార్థుల సమస్యలపై చర్చించారు. హాస్టల్‌లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని, గత ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే విద్యార్థులు చదువులో రాణించి హాస్టల్‌తో పాటు ఊట్కూర్ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు.

## తెలంగాణకు యూరియాని అందించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం

### - సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధ పర్వతాలు



అచ్చంపేట మేజర్ న్యూస్ : తెలంగాణ రైతులకు యూరియా బస్తాలు అందించడంలో కేంద్ర ప్రభుత్వ౦ శ్రద్ధ చూపడం లేదని దీనితో యూరియా దొరకక రైతులు ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి వర్ధం పర్వతాలు గుర్తు చేశారు. గురువారం సిపిఎం అచ్చంపేట మండల కమిటీ నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లాకార్యదర్శి వర్ధ౦ పర్వతాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎరువులు యూరియా బస్తాల కోట తగ్గించి రైతులను ఇబ్బందికి గురి చేస్తున్నారని వారు మండిపడ్డారు. పండించిన పంటలను కొనడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను నెలల తరబడి నిర్లక్ష్యం చేస్తూ ఇప్పుడేమో ఎరువులు యూరియా కోసం వారాలు నెలలు తరబడి వేచి చూస్తున్న రైతుల బాధలు కేంద్ర ప్రభుత్వం అర్థం కావడం లేదని వారు విమర్శించారు. రైతే రాజు అని చెప్పి ప్రభుత్వాలు ఆచరణలో పెట్టడంలో పూర్తిగా కేంద్ర ప్రభుత్వం విఫలం అయ్యాయని వారు అన్నారు. అన్నం పెట్టే రైతును అనాధ చెయ్యొద్దు రైతే రాజు అని మాటలకు పరిమితం అవుతున్న కేంద్ర ప్రభుత్వ %శీ% తీరు మార్చుకోవాలని వారు డిమాండ్ చేశారు రైతన్నలను మభ్యపెట్టి గద్దెనెక్కిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు గాడి తప్పిందన్నారు. సమయానికి పంట పొలాలకు ఎరువులు యూరియా వెయ్యకపోతే రైతులకు తీవ్ర నష్టాలు వస్తాయని వారు ఆరోపించారు. భూమిలేని నిరుపేద రైతులకు కౌలు మీద పడే పరిస్థితి ఉందని వారు గుర్తు చేశారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైతంగానికి ఎరువులు, యూరియా, విత్తనాలు, నాణ్యమైనవి కేంద్ర ప్రభుత్వం పంపిణీ చేయాలని సబ్సిడీ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల బాధలు తీర్చకుంటే పెద్ద ఎత్తున సిపిఎం ఆధ్వర్యంలో ఉద్యమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామని కేంద్ర ప్రభుత్వంనీ హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్ దేశ నాయక్ సీనియర్ నాయకులు శివకుమార్, ఎం దశరథఓ, సిపిఎం మండల కార్యదర్శి వర్ధ%శీ% సైదులు, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఐజ ప్రైవేట్ స్కూల్లో దారుణం, ఎన్నిసార్లు పేపర్‌కి వచ్చిన పట్టించుకోని అధికారులు

**- సంఘటనలు తీవ్రంగా ఖండించిన ప్రజాసంఘాల నాయకులు బిఆర్ఎస్వి - జిల్లా కోఆర్డినేటర్ కురువపల్లయ్య , విద్యార్థి సంఘం ఏబీవీపీ**





**ఐజ మేజర్ న్యూస్ :** జోగులమ్మ గద్వాల జిల్లా ఐజ పట్టణ పరిధిలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఏదో ఒకరకంగా ప్రతిసారి పేపర్లో నిలుస్తూనే ఉంది అయినా అధికారులు మాత్రం చలనం రావడం లేదు, అఖిలపక్ష నాయకులు ప్రజాసంఘాల నాయకులు ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చిన చర్యలు తీసుకుంటామని మాట చెప్పడమే తప్ప చర్య తీసుకోవడం లేదు. పదేపదే ఘటనలు పునరావృతం అవుతున్న పట్టించుకోని ఉన్నతాధికారులు అంటూ ప్రజాసంఘాల నాయకులు ఆవేదన చెందారు. గురువారం రోజున మరి ఒకసారి పాఠశాలలో నవోదయ కోచింగ్ పేరిట పర్మిషన్ లేకుండా విద్యార్థులకు కోచింగ్ ఇస్తూ కోచింగ్ పేరుతో ఒక విద్యార్థిని సరిగా చదవలేదు అని చెప్పి ఉపాధ్యాయుడు అతి దారుణంగా కొట్టడంతో ఆ విద్యార్థి తల్లిదండ్రులు మరియు ప్రజా సంఘాల నాయకులు సంఘటనా స్థలానికి చేరుకుని ఉపాధ్యాయుడితో పాటు పాఠశాల యాజమాన్యాన్ని నిలదీశారు. ఈ సంఘటనను టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు మరియు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినే కురువ పల్లయ్య తో పాటు ఏబీవీపి విద్యార్థి సంఘం వారు తీవ్రంగా ఘటనను ఖండించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో మేమే రోడ్డుపైకి వచ్చి ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. మొన్నటికి మొన్న స్కూల్ బస్సుల్లో తనిఖీలు నిర్వహించినా ఎన్నో లోపాలు బయటపడిన చిన్న హెచ్చరిక చేసి వదిలేసారు రేపొద్దున ప్రమాదాలు జరిగితే ఎవరూ పట్టించుకునేది ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకోవడం లేదంటూ కురువపల్లయ్య అన్నారు. ఇది ఇలా ఉండగా ఫీజుల పేరుతో పుస్తకాల పేరుతో నిలువు దోపిడీ చేస్తున్నారు దీనిని అరికట్టాలని ఈ సందర్భంగా వారు కోరారు. ప్రజాసంఘాల నాయకులు ఇరువురు ఆయా అధికారులకు వినతి పత్రాలు అందజేశారు.

### ఈనెల 23న జిల్లాలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయండి

### టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి



**మాగనూర్ మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయ, విద్యారంగం సమస్యలు పరిష్కరించాలని, తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 23 శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించబోయే మహాధర్నా ను జయప్రదం చేయాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి గురువారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటై 20 నెలలు గడిచినప్పటికీ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా నిర్లక్ష్య వైఖరి వ్యవహారిస్తుందని మండిపడ్డారు. ఎన్నికల ముందు మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలు గాలికి వదిలేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా సిపిఎస్ ను రద్దు చేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలన్నారు. అదేవిధంగా ఏకీకృత సర్వీసులు తీసుకువచ్చి అర్హులైన ఉపాధ్యాయులకు పదోన్నతలు కల్పించాలన్నారు. ప్రతి రెవెన్యూ డివిజన్ కు డీఈఓ ,కొత్తగా ఏర్పడిన మండలాలకు ఎంఈఓ పోస్టులను మంజూరు చేయాలన్ని తెలిపారు. ముఖ్యంగా పిఆర్సి రిపోర్టును తెప్పించి ప్రభుత్వ ఉపాధ్యాయులకు పిఆర్సి ను ప్రకటించి , 5571 పిఎస్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేసి బిఎడ్ ,బిఎడ్ ఉపాధ్యాయులకు పదోన్నతలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యాపరమైనా, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని లేనియెడల మహాధర్నాతో పాటు నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అదేవిధంగా జిల్లాలో జరిగే మహాధర్నాకు మండలంలోని ఉపాధ్యాయులందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## పేట మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పారిశుద్ధ్య పనుల కోసం స్థానిక సంస్థలకు తక్షణమే నిధులు మంజూరు చేసి ప్రజారోగ్యం పరిరక్షించాలని మునిసిపల్ కార్యాలయంలో ఆపార్టీ నాయకులు మునిసిపల్ మేనేజర్ హాజీమ్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్ర మానికి అధ్యక్షత కెంచ నారాయణ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ టౌన్ కార్యదర్శి మండల కార్యదర్శి బి. నరసింహ మాట్లాడుతూ నారాయణపేట మున్సిపల్ పరిధిలో అధిక వర్షాల వల్ల పట్టణం లో పారిశుద్ధ్య పరిస్థితులు అత్యంత అద్వానంగా ఉన్నాయని ప్రభుత్వ నిధులు అందకపోవడంతో స్థానిక సంస్థలు మురికి కాలువలను శు భ్రం చేయలేకపోతున్నాయి దీని ఫలితంగా మురికి కాలువలు దుర్వాసనతో నిండిపోయి దోమలు ఈగలు విపరీతంగా పెరిగిపోయాయి ఈ అపరిశుభ్ర వాతావరణం, దోమల బెడద వల్ల ప్రజలు తీవ్ర అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా డెంగు, మలేరియా వంటి జ్వరాలు ప్రబలి, ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. కొన్నిచోట్ల ఈ వ్యాధుల కారణంగా ప్రాణాలు కోల్పోతున్న ఘటనాలు కూడా చోటుచేసుకున్నాయి. ఈ తీవ్రమైన సమస్యల పట్ల అధికారులు, ప్రభుత్వ నిర్లక్ష్యంగా వివరించడం ఆందోళన కలిగిస్తుంది. కావున ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ పార్టీ టౌన్ నాయకులు సాదిక్, నజీర్, సతీష్, రోషన్, తదితరులు పాల్గొన్నారు.

## మండపాలకు తప్పనిసరి అనుమతి : సీఐ మహేష్



**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ మందిరంలో గురువారం వినాయక చవితి సందర్భంగా, మండల ముస్లిం పెద్దలతో, గ్రామాల అధికారులతో సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ఎస్సై వి.సతీష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కొల్లాపూర్ సిఐ మహేష్ హాజరై మాట్లాడుతూ మండపాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ స్టేషన్ నుండి అనుమతి పొందాలని సూచించారు. నిమజ్జన సమయంలో మైనర్లను వాహనాల్లో తీసుకువెళ్లరాదని హెచ్చరించారు. పండుగ శాంతి భద్రతల కోసం అందరూ సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ రమేష్ నాయక్, ఎంపీడీవో దేవరకొండ నాగేంద్రం అధికారులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చాకల్ పల్లి గ్రామంలో బొందల నరసింహ జగ్గు నాగమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి ఎర్రమోని అంజయ్య కుటుంబాన్ని పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి రెండు వేల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు ఉన్నారు.

## లో వోల్టేజ్ సమస్యను తీర్చాలని కాలనీవాసుల నిరసన



**వెల్దండ మేజర్ న్యూస్ :** విద్యుత్ లో వోల్టేజ్ వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని. రోజుకి 10 నుండి 12 సార్లు విద్యుత్ అంతరాయం జరుగుతుందని. సాయినగర్. కాలనీవాసులు. గురువారం మండల కేంద్రంలోని ఫ్లీజ్ఆప్‌కాల్ వద్ద. తమ నిరసన తెలియజేశారు. గత కొంతకాలంగాలో ఓల్డ్ ఏజ్ సమస్య వల్ల. గృహప కారణాలు. ఎలక్ట్రికల్ సామాన్లు కాలిపోవడం జరుగుతుందని. ఎన్నిసార్లు విద్యుత్ అధికారులకు విన్నవించిన. ఫలితం లేదని. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి నాణ్యమైన విద్యుత్ అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు. జే.ఏ.ఓ. పకీర. లైన్ ఇనిస్పెక్టర్. లస్కర్. లైన్మెన్. లక్ష్మణ్. సబ్ ఇంజనీర్ అంకిత. జూనియర్ లైన్మెన్. గిరి. రాజు. కాలనీవాసులు. మల్లేష్. బుచ్చయ్య. వినయ్. రాకేష్. తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ



**కోడేరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఎత్తం గ్రామంలో మాజీ ఎంపిటిసి సాయిని శ్రీనివాసరావు గురువారం ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన పదేళ్లలో ఏ ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాలేదని కాంగ్రెస్ హయాంలోనే నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే మాట ఇచ్చిన ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల హామీ నెరవేరుతున్నదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపిఓ మల్లేష్, పంచాయతీ కార్యదర్శి రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇస్రోశాస్త్రవేత్తగా ఎంపికైన సుధీర్‌కు మాజీ ఎంపీ రావుల అభినందనలు.



**వనపర్తి, మేజర్ న్యూస్:** వనపర్తి పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ పెండెం నాగన్న యాదవ్ కుమారుడు సుధీర్ యాదవ్ భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ఇటీవల నిర్వహించిన పోటీ పరీక్షలలో శాస్త్రవేత్తగా ఎంపికయ్యాడు. ఇస్రో శాస్త్రవేత్తగా నియామకమైన సుధీర్ యాదవ్ ను మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర రెడ్డి గురువారం ఫోన్ చేసి అభినందనలు తెలిపారు. ఇస్రో శాస్త్రవేత్తగా వనపర్తికి మంచి గుర్తింపు తేవాలని ఆకాంక్షించారు.

## యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తో సమావేశమైన జెడ్పి మాజీ చైర్ పర్సన్ సరిత



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** జిల్లాలో రైతులకు యూరియా కొరతను అధిగమించడానికి గాను తక్షణ చర్యగా కలెక్టర్ కార్యాలయంలో బి.ఎం.సంతోష్ కుమార్ తో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి సరిత కలిసి సమావేశమై తక్షణమే తగినంత యూరియాను కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులు ఎవరు కూడా అధైర్య పడకుండా ఉండాలని ప్రతిపక్షాలు ఆరోపణలు అవాస్తవాలని ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణ చర్యలు మనుకోవాలన్నారు. రైతులకు యూరియా కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## డాక్టర్ పి.నర్సింహా రెడ్డి సేవలు మరువలేనివి



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణ పేట జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి స్కూల్ లో లయన్స్ క్లబ్ మాజీ డిస్టిక్ గవర్నర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ పి.నర్సింహా రెడ్డి 77 వ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి తన భార్య పి.లలిత ,ఉపాధ్యాయులు,మరియు విద్యార్థులు పూలమాల వేసి నివాళులు అర్పించి మిఠాయి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు వెనుకబడ్డ నారాయణ పేట జిల్లాలోని విద్యార్థులకు ఇంగ్లీష్ విద్యను,జిల్లాలోని అన్ని గ్రామాల పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలను మరియు ధర్మాలకు అతీతంగా అన్ని పండుగలకు చేసే సేవ కార్యక్రమాలను విద్యార్థులకు తెలియ చేశారు.వారి యొక్క ఆశయాలు నెరవేర్చుటకు అందరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమీనా, హెచ్.నర్సింహా,సురేందర్ గౌడ్, రాధాకిషన్,హరీష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## డిజేలకు అనుమతి లేదు.. డీఎస్పీ నల్లపు లింగయ్య



**కోస్గి మేజర్ న్యూస్:** గణేష్ ఉత్సవాలు, ఇతర మత పరమైన పండగల సందర్భంగా డీజేలకు అనుమతి లేదని నారాయణ పేట్ డీఎస్పీ నల్లపు లింగయ్య అన్నారు. గురువారం కోస్గి మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో కోస్గి, మద్దూరు పోలీస్ స్టేషన్ల పరిధిలోని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు, హిందూ మత పెద్దలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కోస్గి, సీఐ సైదులు, ఎస్ ఐ లు బాలరాజు, మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్, ఎస్ ఐ2 ఆంజనేయులు, ఉత్సవ కమిటీ పెద్దలు వివిధ గ్రామల యువకులు, గణేష్ కమిటీ నిర్వాహకులు తది తరులు పాల్గొన్నారు.

## మహా ధర్నా గోడపత్రిక విడుదల



**పాలమూరు మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయ,విద్యారంగ న ౕ వ ు న ౕ య ల ు పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 23న హైదరాబాద్ లో చేపట్టనున్న మహాధర్నా గోడపత్రికను గురువారం జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవనంలో ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యూపీఎస్సీ నాయకులు ఎ.వెంకట్, సోమయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 20 నెల్లు గడిచినా ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో తీవ్రమైన జాప్యం ప్రదర్శిస్తుందని, మేనిఫెస్టోలో పొందుపరచిన ఎన్నికల హామీలు అమలు చేయ లేదని విమర్శించారు. నూతన జిల్లా, రెవెన్యూ డివిజన్, మండలాల్లో డిఈఓ, డిప్యూటీ ఈఓ, యంఈఓ, ఖాళీలు భర్తీ చేయాలని,, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్‌ను రూపొందించాలని, సిపిఎస్ రద్దు చేయాలని, ఉపాధ్యాయుల పెన్షనర్ల, వివిధ రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ల సాధన కోసం చలో హైదరాబాద్ నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో టియస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.రవికుమార్, డి.టి.ఎఫ్.జిల్లా అధ్యక్షులు రవీందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, టి.పి.టి.ఎఫ్. జిల్లా అధ్యక్షులు మహమూద్, ఏ.పీ.యు. టి.ఎ. జిల్లా అధ్యక్షులు జలీలోద్దీన్, టి.ఎస్.యు.టి.ఎఫ్.జిల్లా ఉపాధ్యక్షులు పి.ఉమాదేవి, ఆర్.నర్సింహులు, రాష్ట్ర కమిటి సభ్యులు ఎన్. కిష్టయ్య డి.టి.ఎఫ్.రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీశైలం, వామనకుమార్, టి.పి.టి.ఎఫ్. రాష్ట్ర ఉపాధ్యక్షులు నారాయనమ్మ పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**పెద్దమందడి మేజర్‌న్యూస్:** పెద్దమందడి గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన మాసమ్మ గురువారం రోజు ఉదయం 11:52 గంటలకు అనారోగ్యంతో మరణించడం జరిగింది. కాంగ్రెస్ కార్యకర్తల ద్వారా విషయం తెలుసుకున్న వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాసమ్మ అంత్య క్రియల కోసమని 5000 రూపాయలను కాంగ్రెస్ కార్యకర్తల ద్వారా మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొమ్ము వెంకటస్వామి ,టైలర్ రవి టి ఎమ్ ఆర్ నాయకులు ఎస్. రాఘవేందర్,గట్టురాజశేఖర్ ,%ా%. కృష్ణ,జి. ఆంజనేయులు ,చిన్న మన్యం కే.శ్రీనివాసులు,ఎస్ శివ కుమార్ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది ఆర్థిక సహాయం అందుకున్న మృతుని కుటుంబ సభ్యులు మన వనపర్తి జిల్లాఎమ్మెల్యే తూడి మేఘరెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు.

## ఓబీసీలను మరోసారి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్



**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ ఓబీసీలను మరోసారి మోసం చేసిందని బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు.దేశ జనాభాలో ఓబీసీలు 70 కోట్ల మంది ఉన్నారు.కాంగ్రెస్ పార్టీకి ఉప రాష్ట్రపతి అభ్యర్థి ఓబీసీ వ్యక్తి దొరకలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ నిజ స్వరూపం మరోసారి బయటపడిందన్నారు.రాహుల్ గాంధీ ఓబీసీ నినాదం ఎత్తుకొని దేశమంతా తిరుగుతుంటే ఓబీసీల నుంచి ఉప రాష్ట్రపతి అభ్యర్థి రాహుల్ గాంధీ కి కన్పించలేదన్నారు. రాహుల్ గాంధీ ఓబీసీ నినాదం ఉత్తదే అన్నారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి ఓబీసీలను మోసం చేస్తూ పబ్బం గడుపుతుందన్నారు.

## అంబేద్కర్ కాలనీ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి

**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని పిఎస్ అంబేద్కర్ కాలనీ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాధికారి కే.శ్రీనివాస్ రెడ్డి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన తరగతి గదులను పరిశీలించి విద్యార్థుల హాజరు, పాఠశాలలో బోధన విధానం, శుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులు పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరు కావాలని, ఉపాధ్యాయులు నాణ్యమైన బోధనతో పాటు ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పాఠశాలలో ఉన్న సదుపాయాలను మరింత మెరుగుపరచేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎంఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ, టీచర్ నవీన కుమారి,సిఆర్పి ఈశ్వర్ పాల్గొన్నారు.



## యూరియా కోసం రైతులు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండల వ్యాప్తంగా రైతులు వరినాట్లను ముమ్మరంగా నాటుతున్నారు.గురువారం యూరియా కొరకు మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయంలో రైతులు బారులు తీరారు.సింగిల్ విండో కార్యదర్శి హన్మంతును వివరణ కోరగా గురువారం ఉదయం 300లయూరియా బస్తాలు వచ్చాయని,ఒక్క రైతుకు రెండు బస్తాల చొప్పున,150మంది రైతులకు పంపిణీ చేశామని,మిగిలిన రైతులకు శనివారం అందించే అవకాశం ఉందని అన్నారు.కాగా యూరియా దొరకని రైతులు నిరాశతో వెళ్లిపోయారు.

## చదువు పట్ల ఆసక్తికి విజ్ఞానమేళ దోహదం మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్



**లింగాల, మేజర్ న్యూస్:** విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి కలిగించేందుకు విజ్ఞానమేళ దోహదపడుతుందని మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన లింగాలలో ఎంఆర్సి యందు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ (టిఎల్ ఎం) మేళను నిర్వహించారు. చదువు ఆవశ్యకతను చాటిచెప్పుతూ మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు మేళలో ప్రదర్శించిన ప్రదర్శనాంశాలు అందరిని అలరించాయి. తెలుగు, గణితం, ఈవీఎస్ పాఠ్యభాగాలలో కఠినమైన అంశాలను విద్యార్థులకు సులభమైన రీతిలో వివిధ కృత్యాలను స్టాల్స్ రూపంలో ఏర్పాటు చేశారు. వర్షాలు కురుస్తున్న కారణంగా విద్యార్థులు కాకుండా మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు విడివిడిగా తమ బోధనోపకరణములను అందంగా అలంకరించి మేళలో ప్రదర్శించారు. ఈ మేళాలో తెలుగులో మొదటి బహుమతి యుపిఎస్ అప్పాయిపల్లి, రెండవ బహుమతి పిఎస్ అవుసలికుంట ,గణితంలో మొదటి బహుమతి పిఎస్ జీలుగుపల్లి, రెండవ బహుమతి యుపిఎస్ చెన్నంపల్లి, ఇంగ్లీష్ లో మొదటి బహుమతి పిఎస్ లింగాల, రెండవ బహుమతి పిఎస్ అవుసలి కుంట, ఈవీఎస్ లో మొదటి బహుమతి యుపిఎస్ చెన్నంపల్లి, రెండవ బహుమతి సిపిఎస్ లింగాల వరించాయి. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బసిర్ అహ్మద్, అంబటిపల్లి కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు నిరంజన్, జడ్జిలుగా వ్యవహరించిన శ్రీనివాస్ రెడ్డి ,రమేష్, నరసింహ ,శేఖర్ వ్యవహరించారు. ఎంఆర్సీ సిబ్బంది సాయి కిరణ్, హరిలాల్, విష్ణు, వర్మ తదితరులు పాల్గొన్నారు.


## గ్రామాలలో ఫీవర్ సర్వేలు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** జిల్లా వైద్యాధికారులు,మండల వైద్యాధికారి శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు మండల ప్రాథమిక వైద్య కేంద్రం సిబ్బంది గురువారం మండల పరిధిలోని తీగలపల్లి,గుబ్బడిగుచ్చ తాండ గ్రామాలలో పర్యటించి ఫీవర్ సర్వేలను,అనారోగ్యానికి గురైన ప్రజలకు తగిన పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందించారు. ఈ సందర్భంగా వారు ప్రజలతో మాట్లాడుతూ వర్షాకాలం వ్యాధులు ఎక్కువగా వ్యాపించే అవకాశం ఉందని, తగిన జాగ్రత్త చర్యలు తీసుకుంటే ఎలాంటి భయం లేదని,అందుకు ప్రజలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని,వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, నివాసముంటున్న గృహం పరిసర ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని,ఉపయోగించని (పాతటైర్లు, పగిలిన కుండలు,కొబ్బరి చిప్పలు) వస్తువులలో నీరు నిల్వ ఉండకుండా చూడడం ప్రధాన కర్తవ్యమని, వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే, నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి తగిన చికిత్స తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వైద్య కేంద్రం ఎంపీహెచ్ఈఓ రాములు, పిహెచ్ఎన్ బాలమ్మ,సూపర్వైజర్ శ్రీనివాస్, శరభలింగం, రమణ, శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, నరేందర్, వైద్య సిబ్బంది భాగ్య, రామేశ్వరి, రమాదేవి, వెంకటేష్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఊట్కూర్ మండలంలోని 23 గ్రామాల్లో ఘనంగా 'పనుల జాతర - 2025' ఎంపీడీవో ధనుంజయ గౌడ్

**పూర్తైన పనుల ప్రారంభం కొత్త పనులకు భూమిపూజ, గ్రామసభల్లో వివరాలు**



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ గారి సూచనలతో పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఈరోజు (22-08-2025, శుక్రవారం) "పనుల జాతర - 2025" కార్యక్రమం మండలంలోని 23 గ్రామపంచాయతీలలో ఘనంగా నిర్వహించబడుతుందని ఊట్కూర్ ఎంపీడీవో ధనుంజయ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, స్వచ్ఛభారత్ మిషన్, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖల ద్వారా మంజూరైన పనులకు భూమిపూజలు నిర్వహించబడతాయి. పూర్తయిన పనులను ప్రజల వినియోగానికి అందించనున్నారు. గ్రామసభలు నిర్వహించి ఇప్పటివరకు చేపట్టిన పనుల వివరాలు (ఎన్ఆర్ఈజీఎస్ క్రింద), అలాగే రాబోయే రోజులలో చేపట్టబోయే పనుల జాబితాను ప్రజలకు తెలియజేయనున్నారు. ఎక్కువ పనిదినాలు చేసిన పెద్దవయస్సు ఉపాధి కూలీ, వికలాంగ ఉపాధి కూలీ, అలాగే గ్రామపంచాయతీ ఎంపీడబ్ల్యూలకు సన్మానం చేయనున్నారు. గ్రామస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో ధనుంజయ గౌడ్ పిలుపునిచ్చారు. ఊట్కూర్ మండలంలో పనుల వివరాలు మంజూరైన మొత్తం పనులు: 155, పనుల మొత్తం విలువ: 46,31,126, ప్రారంభించబోయే పనుల సంఖ్య:12, ప్రారంభించబోయే పనుల విలువ: 13,93,362.

## విద్యారంగాన్ని బలోపేతం చేయకపోతే రాష్ట్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదు

**- పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు హలీం పాషా**




**ఐజ మేజర్న్యూస్:** పి.డి.ఎస్.యూ ఆధ్వర్యంలో సభ్యత్వం నమోదు అయిజ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన వారు మాట్లాడుతూ ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దానికి భిన్నంగా పాలన కొనసాగిస్తుంది, ఎన్నికలకు ముందు విద్యారంగానికి అనేక హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేడు ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తిగా ధ్వంసం చేస్తూ కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థలకు కొమ్ముగాస్తుంది ఈ విద్యాసంస్థల్లో లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్న ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయకపోవడం వలన విద్య పేద,బడుగు, బలహీన వర్గాలకు భారంగా మారింది. అనుమతి లేకుండా నడుపుతున్న పాఠశాలలపై చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించినట్టు విద్యారంగానికి 15% నిధులు కేటాయిస్తామని ప్రకటించిన హామీని తుంగలో తొక్కింది. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని చెప్పి నేడు ప్రభుత్వ విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడం లేదు విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం చెప్పుకోవడానికి కనీసం విద్యాశాఖ మంత్రిని కూడా నియమించకుండా తన యొక్క నియంత పాలనను కొనసాగిస్తున్నారు. నూతన జాతీయ విద్య విధానాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి అమలు చేయొద్దని డిమాండ్ చేశారు పై సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తాం మీ యొక్క ప్రజాప్రతినిధులను గ్రామాలలో అడ్డుకుంటామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడి ఎస్ యూ నాయకులు జిల్లా నాయకులు, సూర్య, అరవింద్, క్రాంతికుమార్, తిరుమలేష్, వంశీ, శ్రీనివాస్, విజయ్ తదితరులు పాలుగోన్నారు.

## అయిజ మున్సిపాలిటీలో వార్డుల సంఖ్య పెంచాలి

**- భారతీయ జనతా పార్టీ అయిజ పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి**



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ కార్యాలయంలో, మున్సిపాలిటీ కమిషనర్ ని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. అనంతరం పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ అయిజ మున్సిపాలిటీలో జనాభా సంవత్సరాలుగా వేగంగా పెరుగుతోంది. 2012లో 20 వార్డులతో ఏర్పాటైన ఈ మున్సిపాలిటీ, అప్పట్లో సుమారు 28,000 మంది జనాభాకు మాత్రమే సేవలు అందించేది. కానీ ఇప్పుడు జనాభా గణనీయంగా పెరిగింది. 2011 జనాభా లెక్కలు ప్రకారం మున్సిపాలిటీ పరిధిలో 28,000 మంది ఉన్నారు. 2014 ఎన్నికల సమయంలో ఓటర్ల సంఖ్య 15,195. 2020 ఎన్నికల సమయంలో ఓటర్ల సంఖ్య 20,082. ప్రస్తుతం 2025లో ఓటర్ల సంఖ్య 26,500 దాటింది. అంచనా ప్రకారం, జనాభా 50,000 పైగా పెరిగింది. ఇంత భారీగా జనాభా పెరిగినా ఇప్పటికీ 20 వార్డులే కొనసాగుతున్నాయి. దీనివల్ల ప్రజలకు తగిన అభివృద్ధి పనులు, మౌలిక వసతులు అందడం కష్టమవుతోంది. ప్రతి వార్డు పరిధిలో ఇప్పుడు సగటున 1300%-%1500 కుటుంబాలు ఉండటం వలన కౌన్సిలర్లు, అధికారులు ప్రజల సమస్యలను సమర్థంగా పరిష్కరించలేకపోతున్నారు. ప్రజల కోసం వార్డుల పెంపు తప్పనిసరి. ప్రస్తుతం 20 వార్డుల సంఖ్యను 30 వార్డులుగా పెంచితేనే మున్సిపాలిటీకి అభివృద్ధి దిశగా పునాదులు బలపడతాయి. పెరిగిన జనాభాకు తగిన మౌలిక సదుపాయాలు, నీరు, రహదారులు, డ్రైనేజీ, ఆరోగ్య సదుపాయాలు సమర్థవంతంగా అందించగలుగుతారు. ప్రతి వార్డులో ఓటర్ల సంఖ్య 1500%-%1600 మధ్యలో ఉండేలా సమతుల్య విభజన జరుగుతుంది. అయిజ మున్సిపాలిటీని 30 వార్డులుగా విభజించి, ప్రజల అవసరాలను తీర్చేలా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి. భారతీయ జనతా పార్టీ తరపున, ప్రజల పక్షాన ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, అయిజ మున్సిపాలిటీకి 30 వార్డులు వచ్చే వరకు నిరంతర పోరాటం కొనసాగిస్తాము. మున్సిపాలిటీ కమిషనర్ మీ చొరవతో వార్డుల సంఖ్యను పెంచి, ప్రజలకు సహకరించవలసిందిగా, అయిజ మున్సిపాలిటీ మున్సిపాలిటీ కమిషనర్ కి ప్రజల తరపున మీకు విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అయిజ పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, గడిగ రఘు, నరసింహారెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిపూర్ గ్రామంలో ఘనంగా బొడ్రాయి పండగ

**- ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, వాకిటి శేషగిరి**



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల కేంద్రంలోని సిపూర్ గ్రామంలో ఘనంగా నాభిశీల (బొడ్రాయి) నవగ్రహాల దేవత మరియు జంట నాగదేవత ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా జరుపుకున్నారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి మరియు రాష్ట్రమంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి సోదరుడు వాకిటి శేషగిరి బొడ్రాయి కార్యక్రమంలో పాల్గొని గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. వచ్చిన ముఖ్య అతిథులకు శాలువలతో సత్కరించడం జరిగింది. మూడు రోజులుగా జరుగుతున్నటువంటి ఈ కార్యక్రమానికి వచ్చినటువంటి సిపూరు గ్రామ ఆడపడుచులు మరియు ప్రజలు తదితరులు కలసి నాభిశీల (బొడ్రాయి)కి మరియు నవగ్రహాదా దేవతలు, జంట నాగదేవతలు కు ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మల్లారెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ నర్వ మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్, ఉపాధ్యక్షులు శరణప్ప, రవీందర్ రెడ్డి, రాజారెడ్డి, గోపాల్ గౌడ్, అశోక్ గౌడ్, ఓబులేష్, రాజేందర్, సిపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, ఆంజనేయ రెడ్డి, లంకాల మహేష్, తాయప్ప, గ్రామ పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుతంగా వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించుకోవాలి : ఎస్సై రామ్ లాల్ నాయక్



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని చిన్న చింతకుంట మండలంలోని అన్ని గ్రామాలలో వినాయక మండపం నిర్వాహకులు, భక్తులు శాంతియుత వాతావరణం లో వేడుకలు జరుపుకోవాలని చిన్న చింతకుంట మండల ఎస్సై రామ్ లాల్ నాయక్ సూచించారు. గురువారం ఈ మేరకు చిన్న చింతకుంట మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన వినాయక మండపాల నిర్వాహకులతో శాంతి సంఘం సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. ఆన్లైన్ ద్వారా మండపం నిర్వాహకులు దరఖాస్తు చేసుకోవాలని, పోలీసు శాఖ సూచించే నియమ నిబంధనలు తప్పకుండా పాటించాలని స్పష్టం చేశారు. సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించుకోవాలని, భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా కులాలకు చెందిన నాయకులు వజీర్ బాబు మాజీ కోఆప్షన్ సభ్యులు మహిమూద్ వెంకటేష్ దశరథ్ ప్రతాప్ శేఖర్ నరేందర్ రెడ్డి రవి ఎస్టిడి ఖాదర్ దామోదర్ కమ్మరి శ్రీనివాసులు ఏఎస్ఐ వెంకటస్వామి హెడ్ కానిస్టేబుల్ వీరకుమార్ పోలీస్ కానిస్టేబుల్ నిరంజన్ రెడ్డి విష్ణు బాల్ రెడ్డి వరదరాజన్ హోంగార్డు కురుమన్న తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ నిర్ధారణ పరీక్షలు



**పాలమూరు మేజర్న్యూస్:** తెలంగాణ పాఠశాల విద్యాశాఖ ,సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని ఆర్.వి.యమ్. హాల్ ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఉపకరణల పంపిణీ కోసం గుర్తింపు, నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. పది మండలాల నుండి 150 మంది విద్యార్థులు హాజరయ్యారు. డిఇఓ ప్రవీణ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు కావలసిన పరీక్షలు నిర్వహించి అవసరమైన ఉపకరణాలు అందజేయాలని అలింకో సంస్థ ప్రతినిధులను కోరారు. దివ్యంగా విద్యార్థుల్లో చాలా నైపుణ్యాలు ఉంటాయని, వాటిని వెలికి తీసి సరైన విద్యను అందిస్తే అద్భుతమైన ఫలితాలు సాధిస్తారని తెలిపినారు. పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో దివ్యంగ విద్యార్థులకు ప్రతిమండలకేంద్రంలో భవిత కేంద్రాలు నిర్వహిస్తున్నామని, వారానికి రెండుసార్లు ఫిజియోథెరపీ క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. అర్హులైన విద్యార్థులందరికీ కావలసిన అన్ని రకాల స్కాలర్షిప్లను ఇస్తున్నామని తెలియజేశారు. విద్యా శాఖ అధికారులు బాలు యాదవ్, సుధాకర్ రెడ్డి, పది మండలాల స్పెషల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు, ఐఇఆర్పీలు పాల్గొన్నారు.

## ఇథనాల్ ఫ్యాక్టరీ రైతులపై దాడి చేసిన కంపెనీ వారిని అరెస్ట్ చేయాలి

### దాడి చేసిన వారిని 60 రోజులైనా అరెస్టు చేయని పోలీసులు



**ఐజ మేజర్ న్యూస్ :** పెద్ద దన్వాడ ఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ ను కలిసిన రైతులు మాట్లాడుతూ మేము శాంతియుతంగా ధర్నా చేస్తుంటే మాపై దాడి చేసిన కంపెనీ వారిపైన మేము కేసు పెట్టి దాదాపు 60 రోజులు కావస్తున్న పోలీసులు ఇంతవరకు ఎఫ్ఐఆర్ చేయకపోవడంపై నేడు ఎస్సీ ఎస్టీ కమిషన్ ని సంప్రదించడం జరిగింది. చైర్మన్ స్పందిస్తూ ఎట్టి పరిస్థితిలో వారిని వదిలే ప్రసక్తి లేదని పచ్చని పొలాల్లో కంపెనీ స్థాపించేటటువంటి ఇతనాల్ ఫ్యాక్టరీని శాంతియుతంగా వ్యతిరేకిస్తున్న రైతుల పై అక్రమంగా దాడి చేసిన కంపెనీ వారిని అరెస్టు చేయండి వెంటనే వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని రైతుల ముందే డి.ఎస్.పి తో ఫోన్లో మాట్లాడిన చైర్మన్, కొనసాగింపుగా కంపెనీవారు డబ్బు బలంతో బౌన్సర్లను తీసుకొని అనాగారిన కులాలపై మాదిగల పై దాడి చేసిన వారిపై వెంటనే ఎఫ్ఐఆర్ చేయండి అని అన్నారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు , భాస్కరు , మరియమ్మ, మోషన్న రాజు, అమృత రాజు , కుమార్ లు ఉన్నారు.

## యూరియా అక్రమ రవాణాను అరికట్టేందుకు బార్డర్లో చెక్ పోస్ట్ ఏర్పాటు - ఎస్సై నవీద్.



**కృష్ణ మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా ఇతర మండలాల నుండి సరిహద్దు కర్ణాటక రాయచూర్ జిల్లా కు యూరియా అక్రమ రవాణాను అరికట్టేందుకు గురువారం మండలంలోని గుడేబల్లూర్ గ్రామ శివారులోని 167 జాతీయ రహదారి పై చెక్ పోస్టు ను ఎస్సై ఎస్.ఎం.నవీద్, ఏర్పాటు చేసి మాట్లాడారు. పత్తి, కందులు,వరి ఇతర పంటలు సాగు చేస్తున్న రైతులకు సబ్సిడీ ద్వారా యూరియా సరఫరా చేస్తున్న యూరియా రైతులకు దక్కకుండా, అక్రమ రవాణాకు పాల్పడుతున్నాట్లు సమాచారం ఉందని దింతో సరిహద్దులో నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్సై అన్నారు. చెక్ పోస్టో సిబ్బంది నిరంతరం పగడ్బందీగా అప్రమత్తంగా ఉంటూ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యూరియా ఎరువులు దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఎరువుల నియంత్రణ చట్టాన్ని ఉల్లంఘించి అక్రమంగా రవాణా చేస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఆనంతరం మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్, తహశీల్దార్ శ్రీనివాస్ చెక్ పోస్ట్ ను తనిఖీ చేసిన్నట్లు వారు పేర్కొన్నారు.

## చిన్నకొత్తపల్లిలో ఘనంగా మైబు సాని దర్గా గందోత్సవం.



**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** చిన్న కొత్తపల్లి గ్రామంలో గురువారం మైబుసాని దర్గాకు పార్టీలకు అతీతంగా బి ఆర్ యస్ సుజువాన్ రావు, రాజమౌళి మాజీ సర్పంచ్ బచ్చన్న, కాంగ్రెస్ నాయకుడు మై బూస్ తో కలిసి నాయకులు గంధం, చాదర్ సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో పార్టీలకతీతంగా గంధోత్సవం లో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు. భారతదేశ భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతి కాని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పరమత సహనాన్ని కలిగి ఉండాలని అప్పుడే గ్రామాల్లో మత సామరస్యం వెల్లి విరుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కటికే సత్యం, గ్రామ ప్రజలు, ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులను ఛేదించిన వనపర్తి రూరల్ పోలీసులు



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** 11 లక్షల 43 వేలు నగదు 30 గ్రాముల బంగారం హొండా షైన్ బైక్ 1 మొబైల్ ఫోన్ స్వాధీనం వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ నిందితుని వివరాలు 1) మీనుగ రమేష్ తండ్రి కురుమయ్య, వయసు: 32 సంవత్సరాలు, వృత్తి: పెయింటర్, నివాసం: బుసిరెడ్డిపల్లి గ్రామం, పానగల్ మండలం, వనపర్తి జిల్లా, నేరస్తుని పట్టుకున్న విధానం: నమ్మదగిన సమాచారం మేరకు వనపర్తి సీఐ, కృష్ణయ్య గారి సూచనల మేరకు ఈరోజు తేదీ: 21-08-2025 నాడు ఉదయం 05:30 గంటల సమయములో వనపర్తి రూరల్ 2వ ఎస్సై, మరియు సిబ్బంది వనపర్తి పట్టణ పరిధిలో గల మర్రికుంట బస్ స్టాప్ దగ్గర రోడ్డుపై వాహనాలను తనిఖీ చేస్తుండగా, నేరస్తుడు తన మోటార్ సైకిల్ పై వనపర్తికి వస్తుండగా, తన బైక్ డాక్యుమెంట్ అడుగుతూ మోటార్ సైకల్ ను తనిఖీ చేయగా, మోటార్ సైకిల్ ట్యాంక్ కవరులో నగదు, స్క్రూ డ్రైవర్ మరియు హాక్సా బ్లేడు కనిపించగా, అతనిని అడుగగా సరైన వివరణ ఇవ్వనందున, అతనిని అదుపులోకి తీసుకొని పోలీసు స్టేషన్ కు తీసుకొచ్చి విచారించగా, తన నేరములను ఒప్పుకొనగ, అతని వద్ద దొంగిలించిన సొత్తును స్వాధీనపరుచుకొని, అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. నేరస్తుని నుండి11 లక్షల 43 వేలు నగదు 30 గ్రాముల బంగారం హొండా షైన్ బైక్ 1 మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. నేరస్తునిపై వివిధ పోలీస్టేషన్లో నమోదు1) వనపర్తి రూరల్, బిజినేపల్లి, కొత్తకోట పోలీ స్టేషన్లో వివిధ దొంగతనం నేరాలలో కేసులు నమోదయ్యాయని ఎస్పీ గారు తెలిపారు. ఈ నేరస్థులను పట్టుకోవడంలో కీలకపాత్ర పోషించిన వనపర్తి సీఐ, కృష్ణయ్య,వనపర్తి రూరల్ ఎస్సైలు, జలంధర్ రెడ్డి, మరియు వేణుగోపాల్ మరియు పోలీసు కానిస్టేబుళ్ల రఫి,అంజనేయులు, నవీన్ గౌడ్ లను జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించి నగదు రివార్డు అందజేసి అభినందించారు. అదేవిధంగా దొంగతనాలను ప్రవృత్తిగా మార్చుకొని నేరాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని తెలిపారు. పదేపదే పోలీసు హెచ్చరికలను పెడ చెవిన పెడుతూ నేరాలకు పాల్పడుతున్న వారిపై పిడి యాక్ట్ సైతం నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

## నేడు మక్తల్‌లో వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బంద్ కు పిలుపు



**మక్తల్ మేజర్ న్యూస్ :** ఓయూ జెఏసి తెలంగాణ రాష్ట్ర బంధు పిలుపుమేరకు ఆల్ మర్చంట్ అసోసియేషన్ వర్తక వ్యాపార సంఘం వారు బంద్‌కు మద్దతు తెలుపుతూ నేడు వ్యాపార సంస్థలు బంద్ కు పిలుపునివ్వడం జరిగింది. మార్వాడి వ్యాపారస్తులు గో బ్యాక్ నినాదంతో అందరూ వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బంధు చేయాలని, మన ముందు తరాలకు వీరి నుంచి నష్టం రాకుండా మన ప్రాంతం, మన ప్రజలు, మన వ్యాపారం అనే నినాదంతో మన ముందు భవిష్యత్తు తరాలకు కూడా మేలుకొలుపు ఉండాలని ఐక్యతతో దుకాణాలు బంధు పాటించి మద్దతు తెలిపాలని అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆల్ మర్చంట్ అధ్యక్షుడు వెంకటేశ్వరరెడ్డి,పెద్దలు ఉండేకోడ్ రవికుమార్, సత్యనారాయణ, మారుతి రఘు,యన్. శ్రీనివాస్, బిలకంటి శ్రీనివాస్, మెకానిక్ రాము, అన్ని సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోండి

### ఆర్డీఓ మోదుగు పూర్ణ జనార్దన్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ఆర్డిఓ మోదుగు పూర్ణ జనార్దన్ రెడ్డి తెలిపారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి రాజకీయ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం 1200 ఓట్లు దాటిన పోలింగ్ కేంద్రాలను గుర్తించి కొత్త పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదన చేయడం జరిగిందని ఆర్టీవో తెలిపారు, అందుకు ఆయా రాజకీయ పార్టీల తరపున బూత్ లెవెల్ ఏజెంట్ ను నియమించి వారి యొక్క వివరాలను ఈ ఆర్ ఓ కు అందజేయాలని ఆర్డిఓ సూచించారు. ఈ సమావేశంలో తహసిల్దార్ ఇబ్రహీం, ఆయా రాజకీయ పార్టీల నాయకులు తదితరులు ఉన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన కొండాపూర్లో చోటుచేసుకుంది.ఎస్ఐ విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కొండాపూర్ గ్రామానికి చెందిన చెంచు రాజుకు,చెంచు లక్ష్మమ్మతో గత కొన్ని సంవత్సరాల క్రితం వివాహం జరిగింది.వారికి ఇద్దరు కుమారులు,ఒక కూతురు కలరు.కాగా గత కొంత కాలంగా రాజు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాడు.తన ఆర్థిక సమస్యలు తీరవని,జీవితంపై విరక్తితో,ఈనెల 20వ,తేదీన ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.భార్య లక్ష్మమ్మ గురువారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నామని ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

## పేట మున్సిపల్ కమిషనర్‌గా నర్సయ్య



**నారాయణపేట జిల్లాప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణ పేట మున్సిపల్ కమిషనర్ గా గురువారం నర్సయ్య పదవి భాద్యతలు చెప్పట్టడం జరిగింది ఈ సందర్భంగా నూతన కమిషనర్ మాట్లాడుతూ పేట మున్సిపాల్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆయన అన్నారు.

## ఎదిగే పిల్లలకు సువర్ణ ప్రాశనం ఎంతో ఉపయోగం



**కల్వకుర్తి మేజర్‌న్యూస్ :** ఎదిగే పిల్లలకు సువర్ణ ప్రాశనం ఎంతో ఉపయోగమని కల్వకుర్తి సరస్వతి శిశు మందిర్ పాఠశాల కార్యదర్శి సాదు మురళీధర్ రెడ్డి, బి ఎం ఎస్ ఎండి ఆయుర్వేదిక్ డాక్టర్ జగన్ లాల్ అన్నారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో సువర్ణ ప్రాశనం (భారతీయ టీకా) వేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా భారతి, అఖిల భారత శిక్షా సంస్థాన్ సూచన మేరకు ప్రతి నెల పుష్యమి నక్షత్రం రోజున పరి కడుపున 0 నుండి 16 సంవత్సరాల పిల్లల వరకు సువర్ణ ప్రాశనం వేయడం జరిగిందని తెలిపారు, ఈ ఔషధం పిల్లలకు నోటి ద్వారానే అందించడం జరిగిందన్నారు, ఈ సువర్ణ ప్రాశనం పిల్లల ఎదుగుదల, రోగ నిరోధక శక్తి, మేధాశక్తి, శరీర తేజస్సు, వినికిడి, జీనక్రియ, దృష్టిలోపాలు మెరుగుపడతాయని తెలిపారు, దగ్గు, జలుబు, జ్వరం దరికి చేరవన్నారు, పిల్లలు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని తెలిపారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## తక్కువ ఫీజుతో ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ విద్య

**మహబూబ్‌నగర్మేజర్‌న్యూస్:** డాక్టర్‌బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో 2025 -26 విద్య సంవత్సరానికి అడ్మిషన్ నోటిఫికేషన్‌ను గురువారం విడుదల చేశారు. డిగ్రీలోబీఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల అడ్మిషన్లు పొందడానికి ఆఖరి తేదీ ఆగస్టు 30.దేశం లోని మొత్తం యూనివర్సిటీలలో దూర విద్య ద్వారా విద్యను అందించే యూనివర్సిటీ కేవలం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అందిస్తుంది.వివిధ కారణాలతో విద్యను మధ్యలో ఆపేసినటువంటివారు చదువుకోవాలనిఆసక్తి ఉన్నవిద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఇంటర్మీడియట్ లేదా రెండు సంవత్సరాలు ఐటిఐ ,ఓపెన్ ఇంటర్ ,12వ తరగతి పాసైన విద్యార్థులు ,పాలిటెక్నిక్ కోర్స్ ఉత్తీర్ణులైన విద్యార్థులు డిగ్రీలు అడ్మిషన్ పొందడానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో వెబ్సైట్ ద్వారా అప్లై చేసుకోవాలన్నారు. అప్లై చేసిన దరఖాస్తులను ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అంబేద్కర్ స్టడీ సెంటర్ సబ్మిట్ చేయవలసిందిగా ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి.రాజేంద్రప్రసాద్ విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు ఏదైనా సమాచారాన్ని తెలుసుకోవాలనుకుంటే వివరాల కోసం డాక్టర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఎన్టీఆర్ కళాశాల స్టడీ సెంటర్ సెల్ నంబర్ను7382929757 సంప్రదించగలరని ఎన్ టీ ఆర్ ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాల అంబేద్కర్ స్టడీ సెంటర్ సమన్వయకర్త మరియు అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ చింతల కిషోర్ కుమార్ తెలిపారు.

## ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయాలి

**ఊట్కూర్ మేజర్ న్యూస్:** అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అందజేయాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (%ూ×ూఖమీూ%) డిమాండ్ చేసింది. భూమిలేని వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీతో సంబంధం లేకుండా అసలైన లబ్ధిదారులను గుర్తించి, అర్హత ఉన్న వారందరికీ భరోసా కల్పించాలని సంఘం ప్రతినిధులు కోరారు. గురువారం ఊట్కూర్ మండల తహసీల్దార్ చింత రవికి వినతిపత్రాన్ని సమర్పించిన సంఘం నాయకులు, "ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమవుతోంది" అంటూ విమర్శలు గుప్పించారు.

# మహబూబ్‌నగర్ క్లస్టర్ అభివృద్ధికి సహకరించండి

## - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్: మహబూబ్ నగర్ క్లస్టర్ అభివృద్ధికి సహకరించాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి తారను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం క్లస్టర్ అభివృద్ధికి సంబంధించిన నివేదికను కేంద్ర ప్రభుత్వానికి పంపించిన నేపథ్యంలో, పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి తారని ఢిల్లీలోని వారి కార్యాలయంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, మహబూబ్ నగర్ ఎంపి డికె అరుణతో కలిసి మహబూబ్ నగర్ క్లస్టర్ (మహబూబ్ నగర్, బూత్పూర్, జడ్చర్ల) అభివృద్ధి పైన చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో అభివృద్ధికి నోచుకోక పోవడంతో మహబూబ్‌నగర్ అంటేనే వెనుకబడిన జిల్లాగా, వలసల జిల్లాగా, లేబర్ జిల్లాగా పేరుగాంచిందన్నారు. ఈ క్లస్టర్ లోని మూడు పట్టణాలు అభివృద్ధి చెందితే యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని, విరివిరిగా అనేక కంపెనీలు వస్తాయని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం క్లస్టర్ అభివృద్ధికి సంబంధించిన నివేదిక పంపించింది కాబట్టి, ముందుగా మహబూబ్ నగర్ క్లస్టర్ కు ప్రాధాన్యత ఇచ్చి, ఎంపిక చేయాలని ఎమ్మెల్యే ఆమెను కోరారు. ఈ సందర్భంగా ఎంపి డి.కె. అరుణ మాట్లాడుతూ మహబూబ్ నగర్ క్లస్టర్ నా పార్లమెంట్ నియోజకవర్గంలోని పట్టణాలని మహబూబ్ నగర్ క్లస్టర్ అభివృద్ధి చెందితే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కూడా ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉంటుందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి సానుకూలంగా స్పందించారని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే తెలిపారు.

# ఆగస్టు 23న వనపర్తి జిల్లాకు సమాచార కమిషనర్ల పర్యటన

## - ఐ.డి.ఓ.సిలో సమాచార హక్కు చట్టం - 2005 కు సంబంధించిన పెండింగ్ అప్పీళ్ల పరిశీలన
## - జిల్లా ఇంచార్జి కలెక్టర్ విజయిందిర బోయి

వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్: ఆగస్టు, 23న వనపర్తి జిల్లాకు నలుగురు రాష్ట్ర సమాచార కమిషనర్లు విచ్చేయనున్నట్లు జిల్లాఇంచార్జి కలెక్టర్ విజయిందిర బోయి నేడొక ప్రకటనలో తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా సమాచార కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ల పోస్టులు ఖాళీ ఉండటంతో సమాచార హక్కు చట్టం – 2005 ద్వారా దరఖాస్తులు చేసుకున్న అప్పీళ్లు అనేకం పెండింగ్‌లో ఉండిపోయాయి. రాష్ట్రప్రభుత్వం వచ్చాక సమాచార కమిషనర్లను నియమించడంతో పెండింగ్‌లో ఉన్న అప్పీళ్లను పరిష్కరించే దుకు మార్గం సుగమమయ్యాయి. ఇందులో భాగంగానే సమాచార కమిష నర్లు వైష్ణవి మెర్ల, పి.వి. శ్రీనివాస రావు, దేశాల భూపాల్, బోరెడ్డి అయోధ్య రెడ్డి ఆగస్టు 22న జోగులాంబ గద్వాల జిల్లాలో పర్యటించి సమాచార హక్కు చట్టం 2005 ద్వారా పెండింగ్ లో ఉన్న అప్పీళ్లను పరిష్కరిస్తారు. ఆగస్టు 23న సమాచార కమిషనర్లు వనపర్తి జిల్లాకు చేరుకొని ఉదయం 11.30 గంటలకు సమీకృత కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో జిల్లాలోని పౌర సమాచార అధికారులు, అప్పీలేట్ అధికారులకు సమాచార హక్కు చట్టం పై అవగాహన కల్పిస్తారు. అనంతరం పెండింగ్ అప్పీళ్లపై సమీక్ష నిర్వహిస్తారు. వనపర్తి జిల్లాకు సంబంధించిన దాదాపు 90 పెండింగ్ అప్పీళ్లను పరిశీలించి పరిష్కరిస్తారని తెలియజేశారు. కావున జిల్లాలోని ప్రజలు సమాచార హక్కు చట్టంకు సంబంధించిన తమఫిర్యాదులు ఉంటే కమిషనర్ల ముందు హాజరై తమ ఫిర్యాదులు పరిష్కరించుకోవచ్చని తెలియజేశారు.

# ఇందిరమ్మ ఇల్లు మొదటి విడుత చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి



ధనవాడ మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల మొదటి విడత చెక్కు పంపిణీ లక్ష రూపాయలు చెక్కును లబ్ధిదారులకు అందించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి మరియు డిసిసి మాజీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి మరియు పీసీసీ సభ్యుడు చిట్టెం అభిజయ్ రెడ్డి మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, తాసిల్దార్ సింధుజ, ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడు చిట్టెం మాధవరెడ్డి మరియు ధన్వాడ కాంగ్రెస్ అధ్యక్షులు నరహరి ముదిరాజ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వనపర్తి బాలుర ఉన్నత పాఠశాలలో ఐఐటి, నీట్ ప్రవేశ పరీక్షలకు శిక్షణ

## - జిల్లా విద్యా శాఖ అధికారి అబ్దుల్ ఘని



వనపర్తి, మేజర్ న్యూస్: వెనుకబడిన బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలలోనే ఐఐటి, నీట్ వంటి ప్రతిష్టాత్మక పరీక్షలకు ఉచిత శిక్షణ వనరులు లభించడం శుభ పరిణామమని వనపర్తి జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని అన్నారు. గురువారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఐఐటి, నీట్ ఫౌండేషన్ శిక్షణ తరగతులను జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్‌గని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా ఇదే పాఠశాలలో విద్యనభ్యసించి, ఈరోజు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయికి ఎదగడం గర్వకారణం అన్నారు. జిల్లాలో జిల్లా విద్యాశాఖ అధికారిగా పనిచేయడం నాకు ఎంతో గర్వంగా ఉందన్నారు. "ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో చదవలేని, ఆర్థికంగా వెనుకబడిన బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలోనే ఐఐటి, నీట్ వంటి ప్రతిష్టాత్మక పరీక్షలకు ఉచిత శిక్షణ వనరులు లభించడం విశేషం అన్నారు. వేల రూపాయలు ఖర్చు చేయలేని పరిస్థితుల్లో ఉన్న విద్యార్థులకు ఈఅవకాశాలు లభించడం శుభపరిణామం" అని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురురాజు యాదవ్ అభినందించారు. స్వయంకృషితో విద్యార్థుల కోసం ఐఐటి నీట్ ఫౌండేషన్‌ను అందుబాటులోకి తెచ్చిన విషయం ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. జెడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలో చదివే విద్యార్థులు కూడా మంచి ఫలితాలు సాధించి తమ ప్రతిభను నిరూపిస్తారని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. మండల విద్యా అధికారి మద్దిలేటి, ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ రవీందర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# సర్కారీ బడుల్లోనూ పూర్వ ప్రాథమిక విద్య : ఎంఈఓ సురేష్





మల్దకల్ మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం చిన్నారుల సంక్షేమంపై దృష్టి సారించింది. ౨ రెండున్నరేళ్లు దాటిన చిన్నారులకు ప్రభుత్వ పాఠశాలలో శిశువిద్య జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని ఉలిగేపల్లి, నాగర్ దొడ్డి గ్రామాలలో గురువారం ప్రాథమిక పాఠశాలలో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మండల విద్యాధికారి సురేష్ చేతుల మీదుగా ప్రీ ప్రైమరీ సెక్షన్స్ ప్రారంభించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం పూర్వ ప్రాథమిక తరగతులు ప్రీ ప్రైమరీ సెక్షన్స్ ప్రారంభించుటకు అనుమతులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ సురేష్ తో మాట్లాడుతూ ఇందులో భాగముగా ఒక ఉపాధ్యాయురాలని, ఒక ఆయాను నియమించుకోవలసి వస్తుంది. త్వరలోనే జిల్లా కమిటీ ద్వారా వారిని నియమించుకోవడం జరుగుతుందన్నారు. పూర్వ ప్రాథమిక విద్యను కూడా బలోపేతం చేయడం కొరకు ముందుగా కొన్ని పాఠశాలలో ఈ సంవత్సరం పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించడం జరుగుతుందని మండల విద్యాధికారి జి సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నరేష్, శాంతన్న, ఉపాధ్యాయులు నాగరాజు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ప్రాజెక్టుకు కృష్ణమ్మ పరవాళ్ళు

## - మూడు లక్షల క్యూసెక్కుల 65 వేల ఇన్ఫ్లో
## - 41 క్రస్ట్ గేట్లు ఎత్తి దిగువ ఉన్న శ్రీశైలం ప్రాజెక్టుకు 3 లక్షల 80 వేల క్యూసెక్కుల నీటి విడుదల



ధరూర్ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు ఎగువ ఉన్న ఆల్మట్టి మరియు నారాయణపూర్ ప్రాజెక్టుల నుంచి భారీగా వరద ప్రవాహం ప్రాజెక్టులోకి వచ్చి చేరుతున్నది ఎగువన కురుస్తున్న వర్షాలకు మరియు రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలకి భారీవర్షాలు పడటంతో రోజురోజుకు వరద ప్రవాహం పెరుగుతుంది. కృష్ణానది వరద రావడంతో ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు జలకళ సంతరించుకుంది. అంతే మొత్తంలో దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ఎగువ నుంచి ఇన్ఫ్లో 3,65,000 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరుతున్నది 41 క్రస్ట్ గేట్లు ఎత్తి 3,80,635 క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టుకు నీటిని విడుదల చేస్తున్నారు. ఆవిరి రూపంలో 40 క్యూసెక్కుల నీరు ఎడమ కాలువ ద్వారా 550 క్యూసెక్కుల నీరు కుడి కాలువ ద్వారా 320 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టు నుంచి దిగువకు మొత్తం 3,81,225 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 9,657 కాగా ప్రస్తుతం 5,882 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు. కృష్ణా కృష్ణా నది పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రాజెక్టు అధికారులు తెలిపారు.

# జిల్లాకు సరిపడే యూరియాను కేటాయించండి

## - రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రికి వినతిపత్రం అందజేసిన గద్వాల ఎమ్మెల్యే



గద్వాల టౌన్ మేజర్ న్యూస్: హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్ నందు రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వ రరావు కు గద్వాలఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి గద్వాల జిల్లాకు తక్షణమే తగినంత యూరియాను కేటాయించాలని అదే విధంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు మరియు ఇతర సమస్యలపై వినతిపత్రం అందజేశారు. గద్వాల అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే మంత్రిని కోరారు. మంత్రి సానుకులంగా స్పందించి త్వరలోనే జిల్లాకు తగినంత యూరియాను అదేవిధంగా మిగతా సమస్యలను పూర్తి చేసే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ. విజయ్ కుమార్, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


## విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, జడ్చర్ల

వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, కొత్తకోట, అమరచింత, పాన్‌గల్, ఖిల్లఘణపురం,

నాగర్‌కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజీపేట, అమ్రాబాద్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757